JAYABHERIDAILY.COM

ప్రభాత

జయభేరి

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

మేడ్చల్ - మల్కాజిగిరి | ఆదివారం 01-11-2026

Medchal - Malkajgiri | Sunday 01-11-2026

Follow: jayabherinews

సంపుటి : 03 | సంచిక : 151

పేజీలు : 8 | వెల : 5

Vol. 03 | Issue 151 | Pages : 8 | ₹: 5

విలేకర్లు కావలెను

మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...

9391 544 889
call me

jayabheripaper@gmail.com

2 లో

ప్రభుత్వ భూములపై బిగ్ గేమ్!

- మియాపూర్ భూముల అమ్మకానికి రేవంత్ కుట్ర!
- భూములు కాపాడింది కేసీఆర్.. క్రెడిట్ కొట్టేస్తున్న రేవంత్!
- కేసీఆర్ అంటే నమ్మకం.. రేవంత్ రెడ్డి అంటే అమ్మకం
- మియాపూర్ నుంచి మంచిరేవుల వరకు.. భూములపై రాజకీయ రగడ!
- రూ.2 వేల కోట్ల భూవ్యవహారం.. సిట్టింగ్ జడ్జితో విచారణకు డిమాండ్!
- బినామీలకు భూములా? రేవంత్ సర్కారుపై హరీశ్ అటాక్!

జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 31:

ప్రభుత్వ భూముల పరిరక్షణపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో చేసిన వ్యాఖ్యలన్నీ అబద్ధాలు, అర్ధసత్యాలేనని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు న్యాయస్థానాల్లో పోరాడి వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కాపాడితే.. ప్రస్తుత ప్రభుత్వం ఆ విజయాలకు క్రెడిట్ కొట్టేస్తోందని ఆరోపించారు. మియాపూర్ భూములను అమ్మేందుకు, తనకు అనుకూలమైన వ్యక్తులకు కట్టబెట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని సంచలన ఆరోపణలు చేశారు. శనివారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు తీర్పు కాపీ కూడా అందకముందే మియాపూర్ భూముల విక్రయానికి కలెక్టర్లను ప్రభుత్వం పరుగులు పెట్టిస్తోందని ఆరోపించారు. మియాపూర్ భూముల కేసు సుప్రీంకోర్టులో మొత్తం 192 సార్లు విచారణకు వచ్చిందని, తెలంగాణ ఏర్పాటుకు ముందు 86 సార్లు, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 95 సార్లు, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 11 సార్లు విచారణ జరిగిందని వివరించారు. ఈ కేసులో బీఆర్ఎస్ ప్రభుత్వం నియమించిన సీనియర్ న్యాయవాది సి.ఎస్. వైద్యనాథన్ 86 సార్లు వాదనలు వినిపించి కేసును తుది దశకు తీసుకెళ్లారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన విచారణలు కేవలం 11 మాత్రమేనని తెలిపారు. అయినప్పటికీ వైద్యనాథన్‌ను తానే నియమించి కేసులో విజయం సాధించినట్లు సీఎం చెప్పుకోవడం సరికాదన్నారు. మియాపూర్ భూముల కేసులో ప్రభుత్వానికి వ్యతిరేకంగా వాదించిన వారిలో అప్పటి కేంద్ర మంత్రి సల్మాన్ ఖుర్షీద్ కూడా ఉన్నారని గుర్తుచేశారు.

గ్రేహౌండ్స్ భూములపై తీవ్ర ఆరోపణలు

మంచిరేవులలోని 142 ఎకరాల గ్రేహౌండ్స్ భూములను తానే కాపాడినట్లు సీఎం చెప్పడం అవాస్తవమని హరీశ్‌రావు అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో న్యాయపోరాటం చేసి ఆ భూములను పరిరక్షించిందని తెలిపారు. అయితే ప్రస్తుత ప్రభుత్వ హయాంలో మృగవని సమీపంలోని గ్రేహౌండ్స్ భూముల ప్రహరీ గోడను రాత్రికి రాత్రే కూల్చివేశారని ఆరోపించారు. దక్షిణ వైపున ఉన్న 30 ఏళ్ల నాటి ప్రహరీని తొలగించి, 10.10 ఎకరాల భూమిని ప్రైవేట్ వ్యక్తులకు వదిలేశారని విమర్శించారు. అనంతరం రెండు రోజుల్లోనే కొత్త కాంపౌండ్ వాల్ నిర్మించారని పేర్కొన్నారు. మహమ్మద్ అమీర్ సలావుద్దీన్ తదితర తొమ్మిది మంది ద్వారా డ్రీమ్ వ్యాలీ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, డ్రీమ్ వ్యాలీ ప్రాపర్టీస్ పేర్లతో ఈ భూముల రిజిస్ట్రేషన్ జరిగిందని, అందులో కె.సంతోష్‌రెడ్డి పేరు కూడా ఉందని ఆరోపించారు.

- నింగినంటిన 50 మీటర్ల బాహుబలి!
- శత్రు దేశాలకు నిద్రలేకుండా చేసే "నావిక్"!
- స్వదేశీ మైక్రో సెకన్ గడియారం.. మన అణు సాంకేతికత పవర్!
- మన స్మార్ట్‌ఫోన్లకే నేరుగా సిగ్నల్స్
- 'ఒకే దేశం.. ఒకే సమయం' దిశగా మరో అడుగు!

జయభేరి, శ్రీహరికోట :

శ్రీహరికోట తీరం నుంచి మరోసారి భారత సాంకేతిక ప్రాభవం గగనతలంలో మార్మోగింది. నింగిలోకి దూసుకెళ్లిన రాకెట్ గర్జనతో నెల్లూరు జిల్లా బాపట్లనెల్లూరు సముద్ర తీరాలు ప్రతిధ్వనించాయి. శత్రువుల కళ్లల్లో ధూళి చల్లుతూ, స్వదేశీ నేవిగేషన్ రంగానికి ఒక సరికొత్త దిశానిర్దేశం చేస్తూ భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో.. సరికొత్త చారిత్రక ఘట్టాన్ని ఆవిష్కరించింది. జీఎస్ఎల్వీఎఫ్18 రాకెట్ ద్వారా ఎన్వీఎస్03 ఉపగ్రహాన్ని అత్యంత ఖచ్చితత్వంతో కక్ష్యలోకి ప్రవేశపెట్టి భారత్ తన అంతరిక్ష అభేద్య శక్తులు ప్రపంచానికి చాటిచెప్పింది. అర్ధరాత్రి వేళ అంతరిక్షంలో జరిగిన ఈ అద్భుతం మన నౌకా విహారానికి, నిత్య జీవితానికి, సైనిక భద్రతకు ఒక కొండంత కొండంత అండగా మారనుంది. అది శుక్రవారం అర్ధరాత్రి 11 గంటల 51 నిమిషాల సమయం.. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ రెండవ లాంచ్ ప్యాడ్ సైలెంట్ గా ఉంది. ఒక్కసారిగా కళ్లు మిరిమిట్లు గొలిపే వెలుగులు, ఛాతీ దడదడలాడే భారీ గర్జనతో 50 మీటర్ల ఎత్తు, 420 టన్నుల బరువున్న జీఎస్ఎల్వీఎఫ్18 రాకెట్ నింగికి లేచింది.

పేరుకే ఉమెన్స్ హాస్టల్..
గర్ల్స్ హాస్టల్ ముసుగులో అండాల దందా!

- పక్కా సమాచారంతో సరూర్ నగర్ పోలీసులు రెక్కీ
- మెరుపు దాడుల్లో 43 మంది బాధితులను కాపాడగా.. 8 మందిని అదుపులోకి

జయభేరి, హైదరాబాద్ :

హైదరాబాద్ లో హాస్టల్స్ ముసుగులో మహిళల అండాలను సేకరిస్తున్న భారీ ముఠా గుట్టు రట్టు అయింది. వివిధ రాష్ట్రాలకు చెందిన యువతులకు డబ్బు ఆశ చూపించి పేద యువతుల నుంచి అండాలను సేకరించి వాటిని కార్పొరేట్ ఆస్పత్రులకు అధిక ధరలకు విక్రయిస్తున్న గ్యాంగ్ ను తాజాగా పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు హైదరాబాద్, మల్కాజిగిరి కమిషనరేట్ల పరిధిలోని సైబరాబాద్, రాచకొండ పోలీసులు సంయుక్తంగా జరిపిన మెరుపు దాడుల్లో 43 మంది బాధితులను కాపాడగా.. 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. ప్రాథమికంగా అందుతున్న సమాచారం ప్రకారం వీళ్లంతా బిహార్, ఉత్తర్ ప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలకు చెందినవారిగా గుర్తించారు. సాధారణంగా మహిళలకు వసతి కల్పించే హాస్టల్ గా కనిపిస్తున్న ఈ భవనంలో అసలు ఎలాంటి కార్యకలాపాలు జరుగుతున్నాయనే విషయంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. సరూర్ నగర్ లోని వెంకటేశ్వర కాలనీలో శెట్టి వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ను దుర్గా ప్రసాద్ అనే వ్యక్తి ఏర్పాటు చేశాడు. సంవత్సరం కాలంగా హాస్టల్ ను నిర్వహిస్తున్నాడు.

...మిగతాది 2 లో



ఆంధ్రప్రదేశ్‌కు అండగా నిలిచిన ఎస్‌బీఐ

- తుఫాన్ బాధితుల కోసం రూ.5 కోట్లు విరాళం అందించారు
- ఎస్‌బీఐని అభినందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

జయభేరి, అమరావతి :

ఆంధ్రప్రదేశ్‌లో అర్నబ్ తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన బాధితులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అండగా నిలిచింది. తుఫాన్ సహాయ కార్యక్రమాలు అందించేందుకుఎస్‌బీఐ భారీ విరాళాన్ని అందించింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి ఎస్‌బీఐ అమరావతి సర్కిల్ తరపున రూ.5.01 కోట్ల విరాళాన్ని అందించారు. సర్కిల్ పరిధిలోని అధికారులు, ఉద్యోగులు తమ ఒక రోజు వేతనాన్ని ఈ విరాళంగా అందజేశారు.

ఆంధ్రప్రదేశ్‌కు అర్నబ్ తుఫాన్ భారీ నష్టాన్ని మిగిల్చింది.. పంటలతో పాటుగా ఆస్తి నష్టం సంభవించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు.. అక్కడి రైతులతో పాటుగా ప్రజలతో నేరుగా మాట్లాడారు. అలాగే కేంద్రంతో సంప్రదించగా.. కేంద్రం నుంచి ప్రత్యేక బృందం ఏపీకి వచ్చి తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి నష్టాన్ని అంచనా వేస్తోంది. ముఖ్యంగా పంట, ఆస్తి నష్టంపై వివరాలను సేకరించే పనిలో ఉన్నారు అధికారులు.

అయితే ఈ అర్నబ్ తుఫాన్ బాధితులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అండగా నిలిచింది.. భారీ విరాళాన్ని అందించింది. అర్నబ్ తుపాను బాధితుల సహాయార్థం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.5 కోట్ల 1 లక్ష విరాళాన్ని అందచేసింది. ఎస్‌బీఐ మేనేజింగ్ డైరెక్టర్ అమర రామ్మోహన్ రావు ముఖ్యమంత్రి చంద్రబాబును క్యాంపు కార్యాలయంలో కలిసి విరాళానికి సంబంధించిన చెక్కును అందించారు. తుఫాన్ బాధితులను ఆదుకోవడానికి విరాళం అందచేసిన ఎస్‌బీఐ యాజమాన్యాన్ని సీఎం అభినందించారు. సీఎంను కలిసిన వారిలో ఎస్‌బీఐ అమరావతి సర్కిల్ సీజీఎం సుశీల్ కుమార్, అమరావతి సర్కిల్ జీఎం కుందన్ జ్యోతి, అమరావతి సర్కిల్ ఏజీఎం షేక్ షమీన్ బాను ఉన్నారు.

మొదటిపేజీ తరువాయి

నింగిలోకి నవ్య తార!

మూడు దశల్లో సాగిన ఈ ఉద్వేగభరిత ప్రయాణం కేవలం 18 నిమిషాల్లో ముగిసింది. రాకెట్ తన భుజాలపై మోసుకెళ్లిన 2,232 కిలోల బరువున్న ఎన్వీఎస్03 నేవిగేషన్ ఉపగ్రహాన్ని సురక్షితంగా భూమికి సమీపంలో ఉన్న జియోసింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్ కక్ష్యలోకి వదిలిపెట్టింది. జీఎస్ఎల్వీ ప్రయోగాల్లో ఇది 20వ విజయవంతమైన మైలురాయిగా నిలిచింది. అసలు ఏంటి ఈ నావిక్ ఉపగ్రహం? దీని అవసరం మనకెందుకు వచ్చింది? అని చూస్తే.. వెనక్కి వెళ్తే ఒక చేదు జ్ఞాపకం కనిపిస్తుంది. 1999 కార్గిల్ యుద్ధ సమయంలో శత్రువుల స్థావరాలను కచ్చితంగా పసిగట్టేందుకు అమెరికాకు చెందిన 'జీపీఎస్' సాంకేతికత సహాయాన్ని భారత్ కోరింది. కానీ, అప్పటి పరిస్థితిని బట్టి అమెరికా ఆ సమాచారాన్ని మనకు ఇచ్చేందుకు నిరాకరించింది. ఆ క్షణంలో మన శాస్త్రవేత్తలు గట్టిగా నిశ్చయించుకున్నారు మన దారి చూపే వ్యవస్థ మన సొంతంగానే ఉండాలని! అలా పుట్టుకొచ్చిందే మన సొంత నేవిగేషన్ వ్యవస్థ "నావిక్" (NavIC). భారతదేశ ల్యాండ్‌మాస్‌తో పాటు సరిహద్దుల నుంచి మరో 1,500 కిలోమీటర్ల పరిధి వరకు మూలమూలలా అత్యంత స్పష్టతతో భూగోళాన్ని గమనించగల సామర్థ్యం ఈ నావిక్ సొంతం. ఈ ప్రయోగంలో అత్యంత కీలకమైన అంశం "రుబీడియమ్ అణు గడియారం". ఉపగ్రహ నేవిగేషన్‌లో సమయం ప్రాముఖ్యత అత్యంత కీలకం. సిగ్నల్‌లో ఒక్క సెకనులో వందకోటోవంతు తేడా వచ్చినా, భూమిపై స్థానాన్ని గుణించడంలో మీటర్ల కొద్దీ తప్పులు దొర్లుతాయి. ఆరంభంలో మనం ఇతర దేశాల నుంచి ఈ గడియారాలను దిగుమతి చేసుకున్నాం. అయితే 2016 కాలంలో ఆ విదేశీ అణు గడియారాలు సరిగా పనిచేయక ఇబ్బందులు వచ్చాయి. దీనిని సవాలుగా తీసుకున్న ఇస్రో శాస్త్రవేత్తలు పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో 'రుబీడియమ్ ఆటోమిక్ క్లాక్'ను తయారుచేసి ఈ ఎన్వీఎస్03 ఉపగ్రహంలో అమర్చారు. ఇది భారత్ ఆత్మనిర్భర్ సాధనకు నిలువెత్తు నిదర్శనం. సాధారణంగా నావిక్ వ్యవస్థ ఎల్ 5, ఎస్‌బ్యాండ్ సిగ్నళ్లను ఇచ్చేది. కానీ మనం నిత్యం వాడే స్మార్ట్‌ఫోన్లు, సాధారణ కార్లలోని నేవిగేషన్ సిస్టమ్‌లు "ఎల్ 1" సిగ్నల్‌తో పనిచేస్తాయి. కాబట్టి నావిక్ సేవలు సామాన్యుల ఫోన్లకు నేరుగా అందేవి కావు. ఈ సమస్యకు పరిష్కారంగా కొత్త తరం ఎన్వీఎస్03 ఉపగ్రహంలో ప్రత్యేకంగా "ఎల్ 1" సిగ్నల్ వ్యవస్థను అమర్చారు. దీనివల్ల రాబోయే రోజుల్లో ప్రతి పౌరుడి స్మార్ట్‌ఫోన్‌లో అమెరికా జీపీఎస్‌కి బదులుగా మన దేశీయ నావిక్ మ్యాప్స్ ఉచితంగా, మరింత వేగంగా పనిచేయబోతున్నాయి. కక్ష్యలోకి ప్రవేశించిన ఎన్వీఎస్03 ఉపగ్రహం త్వరలోనే తన నిర్దేశిత స్థానానికి చేరుకుని సేవలను ప్రారంభిస్తుంది. కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న 'ఒన్ నేషన్, ఒన్ టైమ్' ప్రాజెక్టుకు ఈ ఉపగ్రహం గుండెకాయలా మారనుంది. టెలికాం రంగానికి, బ్యాంకింగ్ ఆన్‌లైన్ లావాదేవీలకు, పవర్ గ్రిడ్‌లకు, విమానయాన రంగానికి మిల్లీసెకన్లలో ఖచ్చితమైన సమయం ఎంతో ముఖ్యం. ఎన్వీఎస్03 అందించే ఖచ్చితమైన సమాచారంతో దేశ వ్యాప్తంగా కచ్చితమైన కాలాన్ని సమన్వయం చేయడం మరింత సులువవుతుంది. మన శాస్త్రవేత్తల నిరంతర శ్రమతో భారత్ అంతరిక్షంలో మరొక ఆధిపత్య కేంద్రాన్ని విజయవంతంగా నెలకొల్పింది.

ప్రభుత్వ భూములపై బిగ్ గేమ్!

సున్నా విలువతో రిజిస్ట్రేషన్ చేసి రూ.వెయ్యి కోట్ల ప్రభుత్వ ఆస్తిని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించారని విమర్శించారు. గ్రేహౌండ్స్ ఫైరింగ్ రేంజ్ అవసరాల కోసం పక్కనే ఉన్న మరో పది ఎకరాల భూమిని సేకరించేందుకు 2018లో బీఆర్ఎస్ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని హరీశ్‌రావు తెలిపారు. ప్రైవేట్ వ్యక్తులు కోర్టును ఆశ్రయించగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2026 సెప్టెంబరు 3న హైకోర్టు సింగిల్ జడ్జి ఆ నోటిఫికేషన్‌ను రద్దు చేశారని పేర్కొన్నారు. దీంతో మరో రూ.వెయ్యి కోట్ల విలువైన భూమి ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. మంచిరేవులలో మొత్తం రూ.2 వేల కోట్ల భూవ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

కంచ గచ్చిబౌలి భూములపైనా విమర్శలు

కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూములను గత బీఆర్ఎస్ ప్రభుత్వం పరిరక్షించి, అక్కడ పచ్చదనం పెంచిందని హరీశ్‌రావు అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ భూములను బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో తాకట్టు పెట్టి అధిక వడ్డీకి రూ.10 వేల కోట్ల రుణం తీసుకుందని ఆరోపించారు. ఈ వ్యవహారంలో ముంబైకి చెందిన బ్రోకర్‌కు రూ.400 కోట్ల కమీషన్ చెల్లించారని విమర్శించారు.

బిల్డర్ కోసం ఐదు వేల మంది జీవితాలతో చెలగాటం

మరోవైపు నార్సింగిలో 100 అడుగుల రోడ్డు అలైన్‌మెంట్ మార్పుతో నష్టపోతున్న కాలనీలను హరీశ్‌రావు శనివారం కాలినడకన సందర్శించారు. బాధిత కుటుంబాలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఒక బిల్డర్ ప్రయోజనాల కోసమే నార్సింగిలో 100 అడుగుల రోడ్డు అలైన్‌మెంట్‌ను మార్చారని హరీశ్‌రావు ఆరోపించారు. సీఎం కుటుంబం నిర్మించే పాఠశాల, బిగ్ బ్రదర్ సంస్థ భాగస్వామిగా ఉన్న ఆర్ఆర్ రియాల్టీ హైరేజ్ భవనాలకు ప్రయోజనం చేకూర్చేందుకే ఈ మార్పులు చేశారని విమర్శించారు. ఒక బిల్డర్ ప్రయోజనం కోసం పది అపార్ట్‌మెంట్లలో నివసిస్తున్న సుమారు ఐదు వేల మంది ప్రజల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని మండిపడ్డారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ, మంచిరేవుల భూవ్యవహారం, నార్సింగి రోడ్డు అలైన్‌మెంట్ మార్పులపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

పేరుకే ఉమెన్స్ హాస్టల్..

అయితే వివిధ రాష్ట్రాలకు చెందిన యువతులను డబ్బు ఆశ చూపించి హైదరాబాద్‌కు రప్పించిన ఆయన హాస్టల్ లో ఉంటున్న ఉన్న యువతులను ప్రలోభపెట్టి నెలనెలా అండాలను సేకరించాడు. ఆ అండాలను కార్పొరేట్ ఆస్పత్రులకు అధిక ధరలకు సరఫరా చేశాడు. ఈ విషయంపై పక్కా సమాచారం అందుకున్న సరూర్ నగర్ పోలీసులు రెక్కీ నిర్వహించి దుర్గాప్రసాద్ తో పాటు 8 మందిని అరెస్టు చేశారు. అటు బేగంపేట లోని ప్రకాశ్ నగర్ లో అమీ నీతా గర్ల్స్ హాస్టల్ పేరుతోనూ ఈ అక్రమ అండాల సేకరణ దందా నిర్వహిస్తున్నట్లు పోలీసులు తేల్చారు. గతేడాది నుంచే యువతుల అండాలను సేకరించి సంతాన సాఫల్య కేంద్రాలకు సరఫరా చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఇక్కడ లభించిన సమాచారంతోనే సరూర్ నగర్ లోనూ దాడులు నిర్వహించారు. ఇక ఈ వ్యవహారంపై మల్కాజిగిరి సీపీ సుమతి మాట్లాడుతూ.. అక్రమంగా అండాల సేకరణ, విక్రయాల దందాను గుట్టురట్టు చేశామన్నారు. ఈ దందాలో ఇండోర్ వాసి అమిత్ శర్మ ప్రధాన నిందితుడిగా గుర్తించామని స్పష్టం చేశారు. ఈ మేరకు సరూర్ నగర్, ప్రకాశ్ నగర్ తో పాటుగా బేగంపేట, ఎర్రగడ్డ, గోపాలపురం ప్రాంతాల్లో సోదాలు చేశామని వివిధ రాష్ట్రాలకు చెందిన పలువురు మహిళలను గుర్తించి పరీక్షల అనంతరం రక్షణ గృహాలకు పంపించినట్లు స్పష్టం చేశారు. అయితే అక్రమ అండాల సేకరణ వెనుక అసలు సూత్రధారులు ఎవరు..? కార్పొరేట్ ఆసుపత్రులకు ఈ వ్యవహారంతో సంబంధం ఉందా..? అనే కోణంలో విచారణ వేగవంతం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

అమరావతికి కేంద్ర బృందం

- **కేంద్ర హోం శాఖ సంయుక్త కార్యదర్శి చిత్తరంజన్ దాస్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల బృందం**
- **'మన మిత్ర' వాట్సాప్ వేదిక ద్వారా ప్రజల నుంచి ఫిర్యాదులు**

జయభేరి, విజయవాడ, అక్టోబరు 31 :

అర్నబ్ తుపాను కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర బృందం రాష్ట్రానికి చేరుకుంది. కేంద్ర హోం శాఖ సంయుక్త కార్యదర్శి చిత్తరంజన్ దాస్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల బృందం సచివాలయానికి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు బృందానికి స్వాగతం పలికారు. అనంతరం సచివాలయంలోని ఆర్టీజీఎస్ (రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ) కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర బృందానికి, ఆర్టీజీఎస్ అధికారులు తుపాను నష్టంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రాథమిక అంచనాల ప్రకారం, తుపాను వల్ల రాష్ట్రానికి రూ.4764 కోట్ల నష్టం వాటిల్లిందని, 12 జిల్లాలు ప్రభావితమయ్యాయని తెలిపారు. ముఖ్యంగా కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు .ఈ సందర్భంగా విపత్తు నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానాలపై కేంద్ర బృందం ప్రత్యేక ఆసక్తి చూపింది. ముఖ్యంగా 'మన మిత్ర' వాట్సాప్ వేదిక ద్వారా ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని రియల్ టైమ్‌లో పరిష్కరించడాన్ని అధికారులు అభినందించారు. ఇదొక మంచి ప్రయత్నమని, ఇతర రాష్ట్రాలు కూడా ఇలాంటి విధానాన్ని అనుసరించేలా సూచిస్తామని కేంద్ర బృందం సభ్యులు పేర్కొన్నారు.ఈ బృందం నేటి నుంచి రెండు రోజుల పాటు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించనుంది. క్షేత్రస్థాయిలో నష్టాన్ని పరిశీలించిన తర్వాత కేంద్రానికి నివేదిక సమర్పించనుంది. రాష్ట్రానికి అవసరమైన సాయం అందేలా చూస్తామని కేంద్ర బృందం హామీ ఇచ్చింది.

ఎల్‌నినో ఎఫెక్ట్.. ప్రతి ఇంటికీ సెగ!



సూపర్ ఎల్‌నినో ముప్పుతో నీటి ఎద్దడి.. నిత్యావసరాల ధరలకు రెక్కలు.. విద్యుత్ సంక్షోభం తప్పదా? ఎల్‌నినో.. ఇప్పుడు ఈ పేరు ప్రపంచాన్ని కలవరపెడుతోంది. వాతావరణ మార్పుల నేపథ్యంలో ఎల్‌నినో ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుందన్న అంచనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. రానున్న నెలల్లో సూపర్ ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడితే వాటి ప్రభావం కేవలం వాతావరణానికే పరిమితం కాకుండా ప్రతి ఇంటి ఆర్థిక పరిస్థితిపైనా పడే ప్రమాదం ఉంది. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలోని రాష్ట్రాలు వర్షాభావం, తీవ్రమైన వేడి, నీటి కొరత వంటి సమస్యలను ఎదుర్కోవాల్సి రావచ్చన్న హెచ్చరికలు ఆలోచింపజేస్తున్నాయి. ఎల్‌నినో ప్రభావం అంటే కేవలం వర్షాలు తగ్గిపోవడమే కాదు. దాని ప్రభావం వ్యవసాయం నుంచి ఆహార ధరల వరకు, నీటి లభ్యత నుంచి విద్యుత్ సరఫరా వరకు అనేక రంగాలపై పడే అవకాశం ఉంటుంది. అందుకే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ప్రభుత్వాలకే కాదు.. ప్రజలకు కూడా అత్యవసరం.

నీటి ఎద్దడి.. మొదటి గండం!

ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గితే మొదట ఎదురయ్యేది నీటి సమస్యే. జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గడం, భూగర్భ జలాలు అడుగంటడం, చెరువులు ఎండిపోవడం వంటి పరిణామాలు తాగునీటి సరఫరాపై ఒత్తిడి పెంచవచ్చు. ముఖ్యంగా ఇప్పటికే నీటి వనరుల కొరతతో ఇబ్బందులు పడుతున్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితులు మరింత క్లిష్టంగా మారే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో ప్రతి నీటి బొట్టును విలువైనదిగా భావించాలి. అవసరానికి మించి నీటిని వినియోగించడం, కుళాయిలను తెరిచి వదిలేయడం, వృథా చేయడం వంటి అలవాట్లకు స్వస్తి చెప్పాలి. వర్షపు నీటి సంరక్షణ, ఇంకుడు గుంతలు, నీటి పునర్వినియోగం వంటి చర్యలకు ఇప్పటి నుంచే ప్రాధాన్యత ఇవ్వాలి.

పంటలు తగ్గితే.. ధరలు మండుతాయి!

నీటి కొరత వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. సాగునీరు అందక పంటల దిగుబడులు తగ్గితే ఆహార ధాన్యాల సరఫరాపై ఒత్తిడి పెరుగుతుంది. ముఖ్యంగా వరి, పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయల ఉత్పత్తి తగ్గితే మార్కెట్‌లో ధరలు పెరిగే ప్రమాదం ఉంది. బియ్యం నుంచి పప్పుల వరకు, వంట నూనెల నుంచి ఉల్లిపాయలు, చింతపండు వరకు నిత్యావసరాల ధరలు సామాన్యుడి కుటుంబ బడ్జెట్‌ను తలకిందులు చేసే పరిస్థితి రావచ్చు. కూరగాయల ధరలు ఇప్పటికే అనేక సందర్భాల్లో వినియోగదారులకు భారంగా మారుతున్నాయి. సరఫరా తగ్గి డిమాండ్ పెరిగితే ఈ భారం మరింత ఎక్కువయ్యే అవకాశం ఉంది. అందుకే ఆహారాన్ని వృథా చేయకూడదు. అవసరానికి సరిపడా కొనుగోలు చేయాలి. మిగిలిన ఆహారాన్ని పారబోయకుండా వినియోగించుకునే అలవాటు చేసుకోవాలి. ప్రతి గింజ విలువను గుర్తించాల్సిన సమయం ఇది.

విద్యుత్ వినియోగంపై అప్రమత్తత అవసరం!

నీటి కొరత ప్రభావం విద్యుత్ రంగంపైనా పడే అవకాశం ఉంది. జలవిద్యుత్ ఉత్పత్తికి జలాశయాల్లో నీటి నిల్వలు కీలకం. అయితే దేశ విద్యుత్ ఉత్పత్తి కేవలం నీటిపైనే ఆధారపడి ఉండదు. బొగ్గు, గ్యాస్, సౌర, పవన విద్యుత్ వంటి ఇతర వనరులూ ఉన్నాయి. అయినప్పటికీ తీవ్రమైన వేడి కారణంగా ఏసీలు, కూలర్లు, ఫ్యాన్ల వినియోగం పెరిగితే విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగే అవకాశం ఉంది. అందుకే ఇప్పటి నుంచే విద్యుత్ పొదుపుపై దృష్టి పెట్టాలి. అవసరం లేని లైట్లు, ఫ్యాన్లు ఆపేయాలి. ఏసీల వినియోగాన్ని నియంత్రించాలి. విద్యుత్‌ను బాధ్యతాయుతంగా వినియోగించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలి.

ఇంటి బడ్జెట్‌కు పొదుపే రక్ష!

ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉంటే సామాన్య కుటుంబాల ఆర్థిక పరిస్థితిపైనా ఒత్తిడి పెరగవచ్చు. ఆహార పదార్థాల ధరలు పెరగడం, నీటి కొనుగోలు ఖర్చులు, విద్యుత్ బిల్లులు, రవాణా వ్యయాలు కుటుంబ బడ్జెట్‌ను దెబ్బతీయవచ్చు. ఇలాంటి సమయంలో అనవసర ఖర్చులకు కళ్లెం వేయడం తప్పనిసరి. విలాసాలకు, అవసరాలకు మధ్య తేడా గుర్తించాలి. అత్యవసర ఖర్చులకు ప్రాధాన్యత ఇస్తూ కొంత మొత్తాన్ని పొదుపు చేసుకోవాలి. ఆదాయానికి మించి ఖర్చు చేయకుండా జాగ్రత్తపడాలి. కష్టకాలంలో అప్పుల ఊబిలో పడకుండా ముందస్తు ఆర్థిక ప్రణాళిక రూపొందించుకోవాలి. అయితే ఎల్‌నినో వస్తోందని భయపడి ఆరు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను ఇప్పుడే కొనుగోలు చేసి నిల్వ చేసుకోవడం కూడా సరైన పద్ధతి కాదు. దీనివల్ల మార్కెట్‌లో కృత్రిమ డిమాండ్ పెరిగి ధరలు మరింత ఎగబాకే ప్రమాదం ఉంది. అవసరమైనంత మేరకే కొనుగోలు చేయడం, మార్కెట్‌లో అనవసర కొరత సృష్టించకుండా వ్యవహరించడం ముఖ్యం.

ప్రభుత్వాల ముందస్తు చర్యలే కీలకం!

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కోవడంలో వ్యక్తిగత పొదుపు ఎంత ముఖ్యమో ప్రభుత్వాల ముందస్తు ప్రణాళికలు కూడా అంతే ముఖ్యం. తాగునీటి నిల్వలు, సాగునీటి నిర్వహణ, ప్రత్యామ్నాయ పంటలు, రైతులకు ముందస్తు సూచనలు, ఆహార ధాన్యాల నిల్వలు, విద్యుత్ సరఫరా వంటి అంశాలపై ప్రభుత్వాలు ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందించాలి. పట్టణాల్లో నీటి వృథాను అరికట్టాలి. గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు, కుంటలు, జలవనరుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి. వర్షపు నీటి సంరక్షణను ప్రజా ఉద్యమంగా మార్చాలి. రైతులకు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగుపై శాస్త్రీయ సలహాలు అందించాలి. నిత్యావసరాల ధరలు అకారణంగా పెరగకుండా మార్కెట్‌పై నిఘా పెట్టాలి.

భయపడటం కాదు.. ముందే సిద్ధపడాలి!

ఇక్కడ ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఎల్‌నినో ప్రభావం గురించి వస్తున్న ప్రతి హెచ్చరికనూ తక్షణ విపత్తుగా భావించకూడదు. భారత వాతావరణ శాఖ, ప్రపంచ వాతావరణ సంస్థ వంటి అధికారిక సంస్థలు విడుదల చేసే తాజా అంచనాలను పరిశీలించాలి. ఎల్‌నినో ప్రభావం ఉన్నంత మాత్రాన దేశమంతటా ఒకే రకమైన కరవు పరిస్థితులు ఏర్పడతాయని చెప్పలేం. ఇతర సముద్ర, వాతావరణ పరిస్థితులు కూడా వర్షపాతాన్ని ప్రభావితం చేస్తాయి. అలాగే 'సూపర్ ఎల్‌నినో' అనేది ప్రపంచ వాతావరణ సంస్థ లేదా భారత వాతావరణ శాఖ అధికారికంగా నిర్వచించిన ప్రత్యేక వర్గీకరణ కాదు. అయితే ప్రస్తుతం బలమైన ఎల్‌నినో ఏర్పడే అవకాశాలు ఉన్నాయని అంతర్జాతీయ అంచనాలు సూచిస్తున్నాయి. అమెరికా వాతావరణ సంస్థ, ప్రపంచ వాతావరణ సంస్థ తాజా అంచనాలు కూడా ఈ పరిణామంపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని స్పష్టం చేస్తున్నాయి. మొత్తానికి.. ఎల్‌నినో ప్రకృతి విసిరే సవాలు అయితే, దాన్ని ఎదుర్కొనే శక్తి మన ముందస్తు ప్రణాళికలో ఉంది. నీటిని పొదుపు చేయాలి.. విద్యుత్‌ను ఆదా చేయాలి.. ఆహారాన్ని వృథా చేయకూడదు.. ఖర్చులను నియంత్రించాలి. ప్రభుత్వాలు అప్రమత్తంగా ఉండాలి.. ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలి. ఆరు నెలల తర్వాత ఏం జరుగుతుందో వేచి చూడటం కంటే, రేపటి కష్టాలను ఎదుర్కొనేందుకు ఈ రోజే సిద్ధపడటం ఉత్తమం. ఎందుకంటే సంక్షోభం వచ్చిన తర్వాత చేసే హడావుడి కంటే.. ముందే తీసుకునే జాగ్రత్తే మేలు!

ఖైరతాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఫిక్స్

- **రేవంత్ - అక్కడే అసలు ట్విస్ట్..!!**

జయభేరి, హైదరాబాద్ :

ఖైరతాబాద్ కేంద్రంగా రాజకీయం ఆసక్తిగా మారింది. దానం నాగేందర్ పై హైకోర్టు అనర్హత వేటు.. సుప్రీంకోర్టు సమర్థించటంతో ఇక ఉప ఎన్నిక ఖాయమైంది. విజయారెడ్డి దాఖలు చేసిన పిటీషన్ ఆధారంగా న్యాయ పరమైన చిక్కులు తొలిగిన వెంటనే షెడ్యూల్ విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇదే సమయంలో కాంగ్రెస్ నుంచి ఉప ఎన్నికల్లో ఎవరు పోటీ చేస్తారనేది పార్టీలో కీలక చర్చగా మారింది. అయితే, సీఎం రేవంత్ పార్టీ అభ్యర్థిత్వం పైన స్పష్టత ఇచ్చారు. కాగా.. ఇప్పుడు ఈ నిర్ణయం పార్టీలో ఆసక్తిగా మారుతోంది. ఖైరతాబాద్ ఉప ఎన్నిక పైన కొంత కాలంగా చర్చ సాగుతోంది. దానం నాగేందర్ పైన అనర్హత వేటు వేయటంతో తిరిగి ఆయనే కాంగ్రెస్ నుంచి బరిలో నిలుస్తారని అందరూ భావించారు. కాగా, పలువురు సీఎం రేవంత్ సన్నిహితుల పేర్లు తెర మీదకు వచ్చాయి. దీంతో పాటుగా ఉప ఎన్నికలో పోటీ చేయటానికి దానం సైతం కొన్ని షరతులు పెడుతున్నట్లు ప్రచారం సాగింది. ఢిల్లీ నేతలతో నూ దానం నాగేందర్ చర్చలు చేసారు. కాగా.. కాంగ్రెస్ లోకి వచ్చి సికింద్రాబాద్ ఎంపీగా పోటీ చేసిన కారణంగానే దానం పైన అనర్హత వేటు పడింది. దీంతో.. కాంగ్రెస్ నుంచే ఆయనకు పోటీ చేసే అవకాశం ఇవ్వాలనే చర్చ వినిపించింది. దీనికి అనుగుణంగా తాజాగా సీఎం రేవంత్ పార్టీ నేతలకు ఖైరతాబాద్ అభ్యర్థి పైన స్పష్టత ఇచ్చారు. దానం నాగేందర్ పార్టీ అభ్యర్థిగా ఉప ఎన్నికలో పోటీ చేస్తారని తేల్చి చెప్పారు. తాము ఏ ఎన్నికనైనా సరే చాలా సీరియస్‌గా తీసుకుంటామని, అది చిన్న ఎన్నికైనా, పెద్ద ఎన్నికైనా తమ వ్యూహం మారదని స్పష్టం చేశారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికలను ఎప్పుడూ తేలికగా తీసుకోలేదని, అలా తీసుకుంటే తాము ఈ స్థాయికి వచ్చేవాళ్లం కాదని రేవంత్ వ్యాఖ్యానించారు. అయితే, ఉప ఎన్నిక పైన న్యాయ పరమైన సమస్యలు తెర మీదకు వచ్చాయి. విజయారెడ్డి వంటి స్థానిక నేతల నుంచి న్యాయపోరాటాలు, హైకోర్టులో కేసులు పెండింగ్‌లో ఉండటంతో ఈ ఉపఎన్నికపై సందిగ్ధత నెలకొంది. ఈ తరుణంలో సీఎం రేవంత్ ఇప్పుడు దానం నాగేందర్ పేరును ఖరారు చేయడం ద్వారా పార్టీ శ్రేణుల్లో ఉన్న సందిగ్ధతను తొలగించారు. అయినా.. విజయారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు తీర్పు వెలువడిన తర్వాతే ఉపఎన్నికపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఒకవేళ ఉపఎన్నిక అని ఖాయం కాగానే... దానం అభ్యర్థిత్వం ప్రకటించే అవకాశం ఉంది. అప్పటి వరకు దానం కు నియోజకవర్గంలో పని చేసుకొనే వెసులుబాటు కలుగుతోంది. ఇప్పుడు కాంగ్రెస్ అభ్యర్థి పైన స్పష్టత రావటంతో.. అటు బీఆర్ఎస్, బీజేపీ సైతం తమ అభ్యర్థుల పైన నిర్ణయానికి వచ్చే అవకాశం కనిపిస్తోంది.

జయభేరి, విజయవాడ, అక్టోబరు 31 :

ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. నవంబర్ 1న పోలింగ్ నిర్వహిస్తున్నారు.. నవంబర్ 2న అవసరమైన చోట్ల రీపోలింగ్ నిర్వహిస్తారు. నవంబర్ 3న మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉంటుంది. రాష్ట్రవ్యాప్తంగా 13 కార్పొరేషన్లలో ఎన్నికలు నిర్వహిస్తుండగా.. ప్రధాన పార్టీల నుంచి మేయర్ అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఈ 13 కార్పొరేషన్లలో పోటీచేస్తున్న ప్రధాన పార్టీల మేయర్ అభ్యర్థుల పేర్లతో సహా వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖపట్నం, ఏలూరు, మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అనంతపురం, కడప, కర్నూలు కార్పొరేషన్లకు నవంబర్ 1న (ఆదివారం) పోలింగ్, నవంబర్ 3న (మంగళవారం) ఓట్ల లెక్కింపు ఉంటుంది. గతంలో మేయర్‌ను కార్పొరేటర్లందరు కలిసి ఎన్నుకునేవారు.. కానీ ఈసారి మాత్రం మేయర్ పదవికి ప్రత్యక్షంగా ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఈ 13 మున్సిపల్ కార్పొరేషన్లలో ప్రధాన పార్టీలు పోటీపడుతున్నాయి. అధికార కూటమిలోని టీడీపీ, జనసేన పార్టీ, బీజేపీలు కలిసి పోటీ చేస్తున్నాయి. వైఎస్సార్‌సీపీతో పాటుగా మరికొన్ని పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు బరిలో నిలిచారు.

ఈ 13 కార్పొరేషన్లలో పోటీ చేస్తున్న ప్రధాన పార్టీలు, స్వతంత్ర మేయర్ అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగరం అవనాపు భార్గవి (టీడీపీ) కోలగట్ల శ్రావణి ఐశ్వర్య లక్ష్మి యాదవ్ (కాంగ్రెస్)గురాన రాధిక (జనసేన పార్టీ). విశాఖపట్నం ముక్కా శ్రావణి (టీడీపీ) వరుదు కళ్యాణి దేవర నాగ సునందా దేవి (కాంగ్రెస్). కె కీర్తన గ్రేస్ (బీఎస్పీ)నమ్మి భవాని (భారత చైతన్య యువజన పార్టీ). ఏలూరు రెడ్డి అప్పలనాయుడు (జనసేన పార్టీ) గంటా మోహనరావు స్వతంత్ర అభ్యర్థులు ఉన్నారు. మచిలీపట్నం షేక్ అబ్దుల్ అబీదా (టీడీపీ) లంకా జ్యోతి స్వతంత్ర అభ్యర్థులు ఉన్నారు. విజయవాడ వంగవీటి రాధాకృష్ణ (జనసేన పార్టీ) రాయన భాగ్యలక్ష్మి ఏబీ వెంకటేశ్వరరావు (స్వతంత్రం). కర్ణికోటి వెంకట కోటేశ్వరరావు (BSP). కంభంపాటి రామ గోపాల కృష్ణమూర్తి (AAP). షేక్ ఖాజావలి (IUML). కాకర్ల వెంకట శివప్రసాద్(BCYP). చరీష్మా టాబో (నవరంగ్ కాంగ్రెస్ పార్టీ)పులిపాక హరికృష్ణ (రిఫార్మ్స్ పార్టీ ఆఫ్ ఇండియా). గుంటూరు కోవెలమూడి లక్ష్మి అపర్ణ (గుంటూరు) తాడికొండ నాగపద్మశ్రీదేవి చొప్పరపు పద్మావతి (కాంగ్రెస్ పార్టీ). గూడవల్లి మణి కుమారి (BSP). దేగాల మౌనిక (అమరావతి పార్టీ). పఠాన్ మునీర్ సుల్తానా (నవరంగ్ కాంగ్రెస్ పార్టీ). పెండ్యాల మాధవి (నవోదయం పార్టీ). షేక్ ఖాదర్ బీ (నవతరం పార్టీ)షేక్ మహమ్మద్ జహూరున్నిసా బేగం (రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా). ఒంగోలు నల్లిమిల్ల శ్రీ శిల్ప (టీడీపీ) కుప్పం ప్రసాద్ స్వతంత్ర అభ్యర్థులు ఉన్నారు. నెల్లూరు పోలుబోయిన రూప్‌కుమార్ యాదవ్ (టీడీపీ) ఆనం విజయ్‌కుమార్ రెడ్డి స్వతంత్ర అభ్యర్థులు ఉన్నారు.

తిరుపతి జేబీ శ్రీనివాస్ (టీడీపీ) వాసుదేవ యాదవ్ నీరుగట్టు నాగేష్: ఆమ్ ఆద్మీ పార్టీగోకుల్ శశికుమార్: బహుజన్ సమాజ్ పార్టీ. చిత్తూరు కఠారి హేమలత (టీడీపీ) రామస్వామి చంద్రశేఖర్ స్వతంత్ర అభ్యర్థులు ఉన్నారు. అనంతపురం కోట్ల అజేష్ యాదవ్ (బీజేపీ) చిట్లూరు రమేష్ గౌడ్ నూర్ మహమ్మద్ (ఇండిపెండెంట్). కడప డాక్టర్ నెల్లటూరి సువర్ణ (టీడీపీ) బండి దీప్తి షేక్ నసీమ్ బాను (ఎంఐఎం). కర్నూలు బొల్లెద్దుల జ్యోతి ప్రత్యూష (టీడీపీ) ఉతకళ్ల సుశీల బీ శ్యామల (సీపీఎం/సీపీఐ) అభ్యర్థులు ఉన్నారు.

జియో గుడ్ న్యూస్

- **రూ. 200 లోపు ధరల్లోనే 4 కొత్త రీఛార్జ్ ప్లాన్లు**

జయభేరి, ముంబై అక్టోబరు 31:

స్మార్ట్‌ఫోన్ చేతిలో ఉంటే చాలు. అందరికీ ఇంటర్నెట్ కావాలి. సోషల్ మీడియాలో అలా స్క్రోల్ చేస్తూ ఉండాలి. వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్ వీటితోనే కాలక్షేపం అంతా. అయితే క్రమక్రమంగా మొబైల్ టారిఫ్స్ పెరుగుతూ పోయాయి. ఇదే సమయంలో నెలవారీగా కనీస రీఛార్జ్ కోసం కోసం కూడా వందల్లో వెచ్చించాల్సిన పరిస్థితి నెలకొంది. ఇదే సమయంలో ఇంట్లో వైఫై ఉన్న వారికి, ఫీచర్ ఫోన్లు ఉన్నవారు, ఇంకా వృద్ధులు, డేటా అవసరం లేని వారు కూడా డేటాతోనే కలిపి ఉన్న ప్లాన్స్‌తో రీఛార్జ్ చేసుకోవాల్సి వస్తుంది కాబట్టి అధికంగా చెల్లించాల్సి వస్తుంది. ఈ క్రమంలోనే టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ఇటీవల కేవలం వాయిస్ ఓన్లీ ప్లాన్స్ తీసుకురావాలని, వీలైనన్ని ఎక్కువ ప్లాన్స్ ఉండాలని టెలికాం కంపెనీలను ఆదేశించింది.ఈ క్రమంలోనే ఇప్పటికే వొడాఫోన్ ఐడియా, భారతీ ఎయిర్‌టెల్ కొద్ది రోజుల కింద వాయిస్ ఓన్లీ ప్లాన్స్ తీసుకురాగా, ఇప్పుడు అతిపెద్ద టెలికాం సంస్థ రిలయన్స్ జియో కూడా ఒకేసారి 4 కొత్త వాయిస్ ఓన్లీ ప్లాన్స్ తెచ్చింది. అవన్నీ రూ. 200 ధర లోపే ఉండటం విశేషం. ఇవి ఎయిర్‌టెల్, వీఐ ప్లాన్ల కంటే తక్కువ ధరల్లోనే ఉన్నాయి.ఈ వాయిస్ ఓన్లీ ప్లాన్స్ వీఐలో రూ. 179 నుంచి, ఎయిర్‌టెల్‌లో రూ. 185 నుంచి ప్రారంభం అవుతుండగా, జియో కేవలం రూ. 147 తోనే ప్లాన్ తీసుకొచ్చింది. అయితే దీని వ్యాలిడిటీ మిగతా వాటితో పోలిస్తే కాస్త తక్కువ. ఇది 22 రోజుల వ్యాలిడిటీతో వస్తుంద. 28 రోజుల వ్యాలిడిటీతో రూ. 177, 30 రోజుల వ్యాలిడిటీతో రూ. 196, క్యాలెండర్ మంత్ కోసం రూ. 197 ప్లాన్ తెచ్చింది. ఈ అన్ని ప్లాన్లలో అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, ఇంకా మొత్తంగా 300 SMS లు కూడా అందిస్తోంది. డేటా అసలే రాదు.వీటితో పాటు వాయిస్ ఓన్లీ ప్లాన్స్ రిలయన్స్ జియోలో రూ. 448, రూ. 1748 ప్లాన్లు గతంలోనే తీసుకొచ్చింది. ఇవి వరుసగా 84 రోజులు, 336 రోజుల వ్యవధితో వస్తున్నాయి. వీటిల్లో వరుసగా 1000, 3600 చొప్పున ఎస్ఎంఎస్‌లు వస్తాయి. జియో టీవీ, జియో క్లౌడ్ సబ్‌స్క్రిప్షన్ కూడా ఉంది.మరోవైపు వీఐలో వాయిస్ ఓన్లీ ప్లాన్ రూ. 179 తో 25 రోజుల వ్యాలిడిటీకి అందుబాటులో ఉంది. 28 రోజులకు రూ. 185, 30 రోజులకు రూ. 203 ప్లాన్ ఉంది. క్యాలెండర్ మంత్ కోసం రూ. 206 తో ప్లాన్ తెచ్చింది. ఎయిర్‌టెల్ విషయానికి వస్తే 28 రోజుల వ్యాలిడిటీతో కనీస రీఛార్జ్ ప్లాన్ రూ. 185 తో ఉంది. 30 రోజులకు రూ. 203 చెల్లించాలి. క్యాలెండర్ మంత్ ప్లాన్ ధర రూ. 206 గా ఉంది. ఎయిర్‌టెల్‌లో 84 రోజుల వ్యాలిడిటీ వాయిస్ ఓన్లీ ప్లాన్ ధర రూ. 469 గా ఉంది.



ఎంఎల్‌సీ ఎన్నికల ఓటరు నమోదు

- **సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

జయభేరి, ఉప్పల్ :

డాక్టర్ ఏఎస్ రావు నగర్‌లోని ఉప్పల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఉదయం నిర్వహించిన ఎంఎల్‌సీ ఎన్నికల ఓటరు నమోదు సన్నాహక సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎంఎల్‌సీ ఎన్నికల ఇంచార్జ్, నల్గొండ మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పాల్గొని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియ, నమోదు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అనుసరించాల్సిన కార్యాచరణపై వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఓటరు నమోదు ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని సూచించారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడిని గుర్తించి ఓటరుగా నమోదు చేయించే బాధ్యత ప్రతి పార్టీ నాయకుడు, కార్యకర్త తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో సమన్వయంతో పనిచేస్తూ, పట్టభద్రులందరికీ ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని, అర్హులైన ఒక్క పట్టభద్రుడు కూడా నమోదు కాకుండా మిగిలిపోకూడదని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులందరూ సమష్టిగా కృషి చేసి ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, డివిజన్ స్థాయి బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

చెక్కుతో పాటు తులం బంగారం ఇవ్వాలి

- **కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

జయభేరి, ఉప్పల్ :

డా. ఏఎస్ రావు నగర్ లోని MLA క్యాంపు కార్యాలయంలో ఉప్పల్ మండలానికి చెందిన 54 మందికి కల్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెక్కుల పంపిణీ కార్యాలయం పారదర్శకంగా జరగాలి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా లక్ష నూట పదహారు రూపాయలతో తులం బంగారం ఇవ్వాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు BRS పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

డాక్టర్ ఏ.ఎస్. రావు సేవలు చిరస్మరణీయం

జయభేరి, కాప్రా :

డాక్టర్ ఏ.ఎస్. రావు వర్ధంతి సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శనివారం ఉదయం డాక్టర్ ఏ.ఎస్. రావు నగర్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన డాక్టర్ ఏ.ఎస్. రావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించి మహనీయుడి సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ ఏ.ఎస్. రావు సమాజానికి అందించిన సేవలు, ప్రజల సంక్షేమం పట్ల చూపిన నిబద్ధత, అభివృద్ధి కోసం చేసిన కృషి ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. ఒక మహనీయుడిగా, ప్రజా సేవకుడిగా ఆయన సమాజంపై చెరగని ముద్ర వేశారని అన్నారు. ఆయన ఆశయాలు, ఆలోచనలు, సేవా స్ఫూర్తి నేటి తరానికి మాత్రమే కాకుండా భావితరాలకు కూడా ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. ప్రజల అభ్యున్నతి, సమాజ పురోగతి కోసం కృషి చేసిన మహనీయులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని, వారి సేవలను గుర్తుచేసుకుంటూ వారు చూపిన మార్గంలో ముందుకు సాగాలని పేర్కొన్నారు. డాక్టర్ ఏ.ఎస్. రావు పేరు మీద ఏర్పడిన ఈ ప్రాంతం ఆయన సేవలను నిరంతరం గుర్తుచేస్తూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ రాష్ట్ర నాయకులు సోమశేఖర్ రెడ్డి గారు, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు గారు, మాజీ డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి డాక్టర్ ఏ.ఎస్. రావు నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మన సాంస్కృతిక చైతన్యానికి కేంద్రం యాదాద్రి ఆలయం

- **భారతీయ సంస్కృతికి ప్రాణమే వేదాలు**
- **ఆధ్యాత్మిక చింతనతో పాటు ప్రకృతి పరరక్షణకు మూలం**
- **యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారికి రాష్ట్ర గవర్నర్ ప్రత్యేక పూజలు**

జయభేరి, యాదగిరిగుట్ట:

భారతీయ నాగరికత, సంస్కృతులకు ప్రాణమే వేదాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా తెలిపారు. శనివారం యాదగిరిగుట్ట పర్యటనలో భాగంగా శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర గవర్నర్ శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం,తిరుమల తిరుపతి దేవస్థానం సౌజన్యంతో నిర్వహించిన 26వ తెలంగాణ వేద విద్వన్మహాసభల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేదాలు కేవలం ఆధ్యాత్మిక చింతనకే పరిమితం కాకుండా ప్రకృతి పరిరక్షణ, మానవ జీవనం, నైతిక విలువలు,సామాజిక సామరస్యానికి మార్గదర్శకాలని తరతరాలుగా వేదాలను పరిరక్షిస్తూ వస్తున్న గురుశిష్య పరంపర భారతీయ సంస్కృతిలో అత్యంత విశిష్టమైనదని, ఆచార్యులు తమ నిరంతర సాధన, అంకితభావంతో వేదాల శుద్ధ ఉచ్చారణ, స్వర, పాఠ సంప్రదాయాలను పరిరక్షిస్తూ వస్తున్నారని కొనియాడారు. వేద అధ్యయనం, ఆధ్యాత్మిక సాధన, సాంస్కృతిక చైతన్యానికి ప్రముఖ కేంద్రంగా ఎదిగేందుకు యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి పుణ్యక్షేత్రానికి అపార అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రాచీన భారతీయ జ్ఞాన సంపదకు,ఆధునిక విజ్ఞానానికి మధ్య సార్థకమైన అనుసంధానం అవసరమని,వేద విద్యా సంస్థలు,విద్వత్ సభలు,గురుకులాలకు మరింత ప్రోత్సాహం అందించాలని సూచించారు. వేద మహాసభలో పాల్గొన్న 500 మందికిపైగా విద్యార్థులకు గవర్నర్ శుభాకాంక్షలు తెలిపారు. వారి కృషి,క్రమశిక్షణ భారతీయ సాంస్కృతిక వారసత్వం ఉజ్వల భవిష్యత్తుకు నిదర్శనమని తెలుపుతూ జయపత్రాలు అందుకున్న 10 మంది వేద విద్వాంసులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్, ధార్మిక సలహాదారు ఆర్.గోవింద్ హరి, దేవాదాయ శాఖ కమిషనర్ ఎం.హనుమంతరావు, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్, యాదాద్రి ఆలయ ఈవో భవానీ శంకర్‌తో పాటు వేద పండితులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యాదగిరీశుడిని దర్శించుకున్న గవర్నర్ దంపతులు..

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా సందర్శించారు. ఈ సందర్భంగా గవర్నర్ దంపతులు శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి దర్శనార్థం వచ్చిన గవర్నర్‌కు ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అర్చకులు వేదమంత్రోచ్చరణల మధ్య ఆశీర్వచనం అందించగా, యాదాద్రి ఆలయ ఈవో భవానీ శంకర్ స్వామి వారి జ్ఞాపిక, లడ్డు ప్రసాదాన్ని అందించారు. అంతకు ముందు రాష్ట్ర గవర్నర్‌కు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు,ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.

38 ఏళ్ల విద్యుత్ సేవలు అభినందనీయం

- **ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

జయభేరి, తుర్కపల్లి, అక్టోబర్ 31 :



విద్యుత్ శాఖలో 38 సంవత్సరాలుగా సేవలందించడం అభినందనీయమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో విద్యుత్ శాఖలో 38 సంవత్సరాలు వివిధ హోదాల్లో విధులు నిర్వహించిన తుర్కపల్లి మండలం కొండాపురం గ్రామానికి చెందిన విద్యుత్తు లైన్మెన్ తొలిచుక్క కుమారస్వామి (శ్యామ్) మాధవిల ఉద్యోగ పదవి విరమణ అభినందన సత్కార సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 38 సంవత్సరాలు సుదీర్ఘంగా అంకితభావంతో సేవలందించి పదవీ విరమణ పొందడం అభినందనీయమని అన్నారు. ప్రతి ఉద్యోగి ఉద్యోగ విరమణ తప్పదని అన్నారు.

ఆయన రిటైర్మెంట్ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో 100 సంవత్సరాలు జీవించాలని శ్రీ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామిని కోరుకుంటున్నట్టు తెలిపారు. విద్యుత్ శాఖ డి ఈ సంగం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1987 డిసెంబర్ 16వ తేదీన విలేజ్ ఎలక్ట్రికల్ వర్కర్ గా ఆర్డర్ తీసుకున్న కుమారస్వామి తుర్కపల్లి మండల ఆల్రౌండ్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అన్ని గ్రామాల్లో విధులు నిర్వహించి 1998 జూన్ 1 నా పర్మనెంట్ జూనియర్ లైన్మెన్ ఆర్డర్ సూర్యాపేట డివిజన్ అర్వపల్లి సబ్ స్టేషన్ లో 14 నెలలు విధులు నిర్వహించినట్లు, 1999 భువనగిరి డివిజన్ జూనియర్ లైన్మెన్ గా తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో నాలుగు సంవత్సరాలు, 2003లో తిరుమలపూర్ లో మూడు సంవత్సరాలు, 2006లో బొమ్మలరామారం మండలం హాజీపూర్ లో రెండు సంవత్సరాలు, లైన్మెన్ గా విధులు నిర్వహించి 2008 నుండి తిరుమలపురం లో ఐదు సంవత్సరాలు, వీరారెడ్డిపల్లిలో నాలుగు సంవత్సరాలు, ఇబ్రహీంపురం కోనాపురం గ్రామాల్లో విధులు నిర్వహించి రిటైర్మెంట్ అవుతున్నట్లు తెలిపారు. రిటైర్మెంట్ అనంతరం ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో పాటు తన గ్రామంలో కల దేవాలయానికి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను మన్ననలను పొందాలని అన్నారు. గ్రామంలో ఏమైనా విద్యుత్ సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి, ఏడి పానుగంటి రవీందర్, పిఎసిఎస్ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి మండల మహిళా అధ్యక్షురాలు తుమ్మల మమత తిరుపతిరెడ్డి, ఏ ఈ బిక్షపతి, తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు దేవరకొండ నాగరాజు, ఉపాధ్యక్షులు వేముల సుధాకర్, భాస్కర్ రాజ్, ప్రధాన కార్యదర్శి కొట్టాల యాదగిరి, సంయుక్త కార్యదర్శి రామచందర్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగ మల్లేష్ యాదవ్, సర్పంచులు సోముల వెంకటేశం, శివరాత్రి లావణ్య జహంగీర్, సోన్నాయిల రఘు, లైన్మెన్లు, అసిస్టెంట్ లైన్మెన్లు, విద్యుత్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తోటకూర వజ్రేష్ యాదవ్ నేతృత్వంలో ఛలో ఢిల్లీ

- **ఛలో ఢిల్లీలో చురుగ్గా పాల్గొన్న రాఘవేందర్ గౌడ్**

జయభేరి, మేడ్చల్:

రాజ్యాంగ పరిరక్షణ, ఓటు హక్కు రక్షణే లక్ష్యంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపు మేరకు నవంబర్ 1న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహించనున్న 'ఛలో ఢిల్లీ' కార్యక్రమానికి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా నుంచి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లాయి. టీపీసీసీ పిలుపు మేరకు జిల్లా డీసీసీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ నేతృత్వంలో కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో ఆర్‌ఆర్ ఫౌండేషన్ అధినేత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామన్నగారి రాఘవేందర్ గౌడ్ చురుగ్గా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ, రాజ్యాంగాన్ని, ఓటు హక్కును పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు ఏకతాటిపైకి వస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు ఢిల్లీ వేదికగా కాంగ్రెస్ శ్రేణులు తమ గళాన్ని వినిపిస్తున్నాయని పేర్కొన్నారు. డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ నాయకత్వంలో మేడ్చల్ జిల్లా నుంచి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఛలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఆర్‌ఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని, పార్టీ అధిష్టానం పిలుపునిచ్చే ఉద్యమాలు, సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటామని రాఘవేందర్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పట్టభద్రులంతా ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

- **బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ మండల ఇంచార్జి ఒగ్గు మల్లేష్**

జయభేరి, యాదగిరిగుట్ట, అక్టోబర్ 31:

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతుల భాగస్వామ్యం కీలకమని, అర్హులైన పట్టభద్రులంతా ఓటరుగా నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ మండల ఇంచార్జ్ ఒగ్గు మల్లేష్ పిలుపునిచ్చారు. శనివారం యాదగిరిగుట్ట మండలంలోని సైదాపురం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటర్ నమోదు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ నమోదు ప్రక్రియలో భాగస్వాములను చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఓటరుగా నమోదైన వారు కూడా మళ్లీ నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తోటకూరి మల్లేష్, మధు, గంధమల్ల కుమార్, శశివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక చట్టాలపై ఉద్యమించాలి

జయభేరి, యాదగిరిగుట్ట, అక్టోబర్ 31:

కార్మిక వ్యతిరేక చట్టాలను తెచ్చి కార్మికులకు కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తోందని,కార్మిక వ్యతిరేక చట్టాలపై ఉద్యమించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, పేరబోయిన మహేందర్ పిలుపునిచ్చారు. శనివారం యాదగిరిగుట్టలోని సీపీఐ కార్యాలయం ఆవరణలో సీఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల కార్యదర్శి గోపగాని రాజు జెండా ఎగురవేయగా నేతలు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికుల హక్కుల కోసం, అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికుల సమస్యల కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేసినట్లు గుర్తు చేశారు. 1927 సంవత్సరంలో ఏఐటీయూసీకి అధ్యక్షులుగా మన దేశ ప్రథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, స్వాతంత్ర సమరయోధులు సుభాష్ చంద్రబోస్,వీవీ గిరి లాంటి ఎందరో మహానుభావులు అధ్యక్షులుగా కొనసాగిన చరిత్ర ఏఐటీయూసీకి ఉందన్నారు. ఈ దేశాన్ని పాలిస్తున్న బీజేపీ కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలు తీసుకురావడంతో కార్మికులకు ఎంతో అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్,పట్టణ కార్యదర్శి,కౌన్సిలర్ బబ్బురి శ్రీధర్,సిపిఐ నేతలు పేరబోయిన పెంటయ్య, పేరబోయిన బంగారి, మాటూరి మల్లయ్య,ఆరె పుష్ప,గోపగాని రాజు,కళ్లెం సిద్ధులు,చందు నాయక్, బొమ్మిడి నరసింహ, కొండల్,ఇస్తారీ,విజయ్, శ్రీనివాస్,శీను, సాయినాథ్, నరసింహ,రాములు తదితరులు పాల్గొన్నారు.

వేద విద్యార్థుల గిరిప్రదక్షిణతో పులికించిన యాదాద్రి

జయభేరి, యాదగిరిగుట్ట, అక్టోబర్ 31:

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో వేద విద్యార్థుల గిరిప్రదక్షిణతో యాదాద్రి పులకించిపోయింది. వేద విద్వన్మహాసభలలో భాగంగా యాదగిరిగుట్టకు వచ్చిన వేదపండితులు, వేద విద్యార్థులు శనివారం తెల్లవారుజామున స్వామివారి గిరి ప్రదక్షిణ నిర్వహించారు. దాదాపు 800 మందికిపైగా వేద విద్యార్థులు వేదమంత్రాలు పఠిస్తూ గిరి ప్రదక్షిణను నిర్వహించారు. వేద విద్యార్థుల వేదమంత్రులు,శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి నామస్మరణతో గిరిప్రదక్షిణ మార్గం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. వేద సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువల పరిరక్షణతో పాటు భక్తులలో ధార్మిక చైతన్యాన్ని పెంపొందించే లక్ష్యంతో గిరిప్రదక్షిణ నిర్వహించినట్లు వేద పండితులు తెలిపారు.

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి



జయభేరి, యాదగిరిగుట్ట, అక్టోబర్ 31:

పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. శనివారం యాదగిరిగుట్ట పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే ప్రజా ప్రభుత్వం కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ పేద కుటుంబం కూడా తమ ఆడబిడ్డల వివాహాలను భారంగా భావించకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకం ద్వారా అండగా నిలుస్తోందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని,అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట తహసీల్దార్ గణేష్‌నాయక్,పిఏసిఎస్ ఛైర్మన్ చీర శ్రీశైలం, కాంగ్రెస్ నేతలు గుండ్లపల్లి భరత్ గౌడ్, బూడిద మధు, బిట్లు హరీష్, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

స్మశానవాటికలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

- డిప్యూటీ కమిషనర్‌కు మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్ వినతిపత్రం..

జయభేరి, మేడ్చల్:

దీపావళి పండుగను పురస్కరించుకొని మేడ్చల్ సర్కిల్ పరిధిలోని పూడూర్-కిష్టాపూర్ డివిజన్, కిష్టాపూర్ గ్రామ స్మశానవాటికలో పారిశుద్ధ్య పనులు చేపట్టి, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని కోరుతూ మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్ ఆధ్వర్యంలో నాయకులు డిప్యూటీ కమిషనర్ సుదంష్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్మశానవాటికలో పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు విపరీతంగా పెరిగి పరిసరాలు అపరిశుభ్రంగా మారాయని తెలిపారు. సరైన విద్యుత్ లైట్లు లేకపోవడంతో రాత్రి వేళల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందన్నారు. దీపావళి పండుగ నేపథ్యంలో స్మశానవాటికలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టి పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలను తొలగించాలని, ప్రజల సౌకర్యార్థం అవసరమైన ప్రాంతాల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. స్మశానవాటికను పరిశుభ్రంగా, సురక్షితంగా ఉంచేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంత్రి కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మొగ్గు చూపాలి

- మండల వ్యవసాయ అధికారి మాధవ్ రెడ్డి
- ఘనపూర్ లో ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమం

జయభేరి, మేడ్చల్ :

వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తూ నేల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సూచించారు. మేడ్చల్ మండలం ఘనపూర్ గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు 'ఖేత్ బచావో అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు భూసార పరిరక్షణ, భూసార పరీక్షల ప్రాముఖ్యత, భూసార ఆరోగ్య కార్డుల ఆధారంగా సమతుల్య ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు. సేంద్రియ ఎరువుల ప్రాధాన్యత, పంట అవశేషాల నిర్వహణ, సమగ్ర పోషక యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ, నీటి సంరక్షణ, పంటల వైవిధ్యీకరణ, ప్రకృతి వ్యవసాయం వంటి అంశాలను వివరించారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని, తక్కువ నీటి అవసరమయ్యే పంటలు, స్వల్పకాలిక పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ యాసంగి సీజన్‌లో వరికి బదులుగా పప్పు ధాన్యాలు, నూనెగింజలు, కూరగాయల సాగు వైపు మొగ్గు చూపాలని కోరారు. అవసరానికి మించి రసాయన ఎరువులు, పురుగుమందులు వినియోగించకుండా భూసార పరీక్షల ఆధారంగా సూచించిన మోతాదుల్లోనే వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాధవ్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు తేజస్వినీ, విట్టల్ రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ టీచర్ల సమస్యలపై నిరసన

జయభేరి, తుర్కపల్లి, అక్టోబర్ 31 :

పరిష్కరించాలని జేఏసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు చిలువేరు మహేష్ డిమాండ్ చేశారు. శనివారం మోడల్ స్కూల్ జెఎన్టి యాక్షన్ కమిటీ పిలుపుమేరకు తుర్కపల్లి మండలం మోడల్ స్కూల్ మధ్యాహ్న సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, చనిపోయిన కుటుంబాలకు కారుణ్య నియామకాలు ఇవ్వాలని, హెల్త్ కార్డులు, టీజీటీ లకు లోకల్ సర్వీసులు ఇవ్వాలని, మోడల్ స్కూల్ టీచర్లకు జీవో నెంబర్ 317 అమలు చేయాలని, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు మినిమం బేసిక్ పే ఇవ్వాలని, పెండింగ్ డిఎ, ఏరియాస్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, నవనీత, మధు, అరవింద్, భవాని, సంగీత, రమణ, సరిత, రమేష్ రెడ్డి, మల్లేష్, స్వర్ణలత లు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

జయభేరి, తుర్కపల్లి, అక్టోబర్ 31 :

రైతుల సంక్షేమమే ప్రజా పాలన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం తుర్కపల్లి మండలంలోని పెద్దతండ, పల్లెపహాడ్ గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో, మాదాపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రైతులు ధాన్యం విక్రయించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల పరిరక్షణకు ఐక్య పోరాటాలే మార్గం

- 107 సంవత్సరాల సుదీర్ఘ పోరాట చరిత్ర కలిగిన కార్మిక సంఘం ఏఐటీయూసీ
- కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతర ఉద్యమాలు..
- మణుగూరులో ఘనంగా ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.. పలు ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణలు

జయభేరి, మణుగూరు, అక్టోబర్ 31 :

107 సంవత్సరాల సుదీర్ఘ పోరాట చరిత్ర కలిగిన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) 107వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మణుగూరు పట్టణ, మండల పరిధిలో ఏఐటీయూసీ, అనుబంధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో, బొగ్గుముఠా సంఘం, గుమాస్తా సంఘం, ఆటో యూనియన్, మ్యాజిక్ యూనియన్ కార్యాలయాలతో పాటు ఏఐటీయూసీ కార్యాలయం ఎదుట సంఘం జెండాలను ఆవిష్కరించి కార్మిక ఉద్యమ స్ఫూర్తిని చాటారు. బొగ్గుముఠా, గుమాస్తా సంఘం కార్యాలయాల ఎదుట ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. లక్ష్మీనారాయణ జెండాను ఆవిష్కరించగా, ఏఐటీయూసీ కార్యాలయం ఎదుట మండల కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు జెండాను ఎగురవేశారు. ఆర్టీసీ డిపో ఎదుట ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఏ.ఆర్. బాబు, ఆటో, మ్యాజిక్ యూనియన్ల ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షుడు వీరాచారి జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. 1920 అక్టోబర్ 31న ముంబై నగరంలో లాలా లజపతిరాయ్ అధ్యక్షతన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) ఆవిర్భవించిందని తెలిపారు. అప్పటి నుంచి నేటి వరకు కార్మికుల హక్కుల సాధన, సంక్షేమం, మెరుగైన పని పరిస్థితుల కోసం సంఘం నిరంతరం పోరాటాలు సాగిస్తోందన్నారు. కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం, ఇన్సూరెన్స్, ప్రమాద బీమా, గ్రాట్యుటీ, వైద్య సెలవులు వంటి అనేక హక్కుల సాధనలో ఏఐటీయూసీ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. బ్యాంకింగ్, ఎల్ఐసీ, రైల్వే, ఆర్టీసీ, బీటీపీఎస్, హెవీ వాటర్ ప్లాంట్, సింగరేణి, ఎన్టీపీసీతో పాటు వివిధ ప్రైవేట్ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో ఉద్యమాలు నిర్వహించిందన్నారు. 107 సంవత్సరాల చరిత్రలో అనేక పోరాటాల ఫలితంగా కార్మికులు సాధించుకున్న హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్మికుడిపై, కార్మిక సంఘాల నాయకులపై ఉందని అన్నారు. అనంతరం సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కార్మికులు సుదీర్ఘ పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులకు ప్రస్తుతం సవాళ్లు ఎదురవుతున్నాయని అన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజించి అమలు చేయాలని చూస్తోందని, దీనివల్ల కార్మికుల హక్కులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని వారు అభిప్రాయపడ్డారు. ఈ లేబర్ కోడ్‌ల అమలుతో కార్మికుల సంఘటిత హక్కులు, ఉద్యోగ భద్రత, పని పరిస్థితులపై ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. కార్మికులు తమ సమస్యలను సమష్టిగా పరిష్కరించుకునేందుకు యూనియన్లుగా ఏర్పడే హక్కును పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. కార్మిక వ్యతిరేకంగా ఉన్నాయని తాము భావిస్తున్న లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మిక సంఘాలన్నీ ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో చేపట్టే పోరాటాలకు కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మణుగూరు మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, జిల్లా సమితి సభ్యులు సోందే కుటుంబరావు, పట్టణ, మండల సహాయ కార్యదర్శులు తోట రమేష్, వేరుపుల నరేష్, నాయకులు ఎస్కే సర్వర్, వార్డు మెంబర్ వజ్జ వెంకటేశ్వర్లు, కొత్తపల్లి సీతారాములు, బోశెట్టి సంపత్, మంగి వీరయ్య, అదెర్ల రాములు, భీమరాజు కృష్ణ, మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు కోడిమెల సుజాత, కార్యదర్శి బోలగాని సమ్మక్క, రంజిత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆటో, మ్యాజిక్ యూనియన్ నాయకులు చారి, సిరిగద్దె సతీష్, మల్లేష్, ఎం.ఏ. రాజు, శంకర్, బిక్షం, ఆర్టీసీ నాయకులు పూర్ణచందర్, సందీప్, యాదవ్, ఓంకార్, బొగ్గుముఠా సంఘం నాయకులు శ్రీకాకుళం వీరమల్లు, లింగస్వామి, కనతాల కోటయ్య, గుమాస్తా సంఘం నాయకులు భీమరాజు కృష్ణ, ప్రభాకరరెడ్డి, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని తారాప్రసాద్ ఆధ్వర్యంలో కార్మికులకు స్వీట్లు పంపిణీ చేసి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.

ఏజెన్సీ ప్రాంతంలో విద్యాభివృద్ధికి ప్రత్యేక కృషి

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు
- హాస్టల్ విద్యార్థులకు ఉచితంగా దుప్పట్లు, టవల్స్ పంపిణీ చేసిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు

జయభేరి, మణుగూరు, అక్టోబర్ 31 :

మణుగూరు మండలం సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్టీ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత దుప్పట్లు, టవల్స్‌ను గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యులు బర్మావత్ నరసింహారావు, కోలపిన్ని మానస, ఉకే కృష్ణవేణి, మాదాడి రాజేష్ విద్యార్థులకు దుప్పట్లు, టవల్స్ అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ మాట్లాడుతూ.. విద్యార్థుల సంక్షేమం, విద్యాభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహకారంతో పినపాక నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సాంకేతిక విద్యను అందుబాటులోకి తీసుకురావడం, భవిష్యత్తులో మెరుగైన ఉపాధి అవకాశాలు పొందేలా ప్రోత్సహించడం వంటి అంశాలపై ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ హాస్టళ్లలో చదువుకుంటున్న విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు వారి సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న సహకారం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, తమ గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. విద్యార్థుల సంక్షేమానికి సహకరిస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ ఇన్‌చార్జి వార్డెన్ బాలాజీ, వసతి గృహ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలి

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు

ప్రజాస్వామ్య హక్కును సద్వినియోగం చేసుకోవాలని పిలుపును ఇచ్చారు



జయభేరి, మణుగూరు, అక్టోబర్ 31 :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు మణుగూరు మండలంలోని కూనవరం గ్రామపంచాయతీ పరిధిలో గల పీవీ కాలనీ ప్రాంతంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు వూకంటి ప్రభాకర్ రావు, మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ సభ్యులు పోశం నరసింహారావు, మణుగూరు సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు తదితరులు పాల్గొని అర్హులైన పట్టభద్రుల నుంచి ఎమ్మెల్సీ ఓటు నమోదు కోసం వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల ఓటు ఎంతో కీలకమైందని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, విద్యావంతులు రాజకీయ, సామాజిక అంశాలపై తమ అభిప్రాయాన్ని ఓటు ద్వారా తెలియజేయాలని పేర్కొన్నారు. ఓటరు నమోదుకు అర్హత ఉన్నప్పటికీ ఇంకా నమోదు చేసుకోని పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాలు, కాలనీల వారీగా పట్టభద్రులను గుర్తిస్తూ ఓటరు నమోదు ప్రక్రియను మరింత విస్తృతంగా చేపట్టాలని, ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించే దిశగా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యంబాబు, అడపా అప్పారావు, మడి వీరన్నబాబు, కలగూర శంకర్, పారుపల్లి రమేష్, నాలం మల్లేష్, వర్మ, గుగులోత్ రవి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో దూకుడు పెంచిన నాయుకులు

జయభేరి, రొళ్ల, అక్టోబర్ 31:

మండలంలో కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి అభ్యర్థి లక్ష్మీ నాగరాజు ,రొళ్ళ 1 అభ్యర్థి మంజమ్మ, రొళ్ళ 2 ఎంపీటీసీ అభ్యర్థి వెంకటేష్, ఎం.రాయపురం ఎంపీటీసీ అభ్యర్థి అనంతలక్ష్మి,హొట్టేబెట్ట ఎంపీటీసీ అభ్యర్థి రూప,మద్దతుగా శనివారం మండల కన్వీనర్ గౌడప్ప ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేశారు.

మండలంలో పదిమంది కాంగ్రెస్ ఎంపీటీసీలు అభ్యర్థులకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.రొళ్ల హొట్టేబెట్టా ఆవినకుంట రొళ్లకొండ, రత్నగిరి గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు సన్న దాసప్ప, దాసే గౌడ్, మాజీ కన్వీనర్ అన్వర్, యువనాయకులు ఆషిఫ్, సతీష్ ,రమేష్ ,మండల ఎంపిటిసి అభ్యర్థులు పాల్గొన్నారు.

144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్, అమల్లో

- ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు సహకరించండి
- పోలింగ్ స్టేషన్లోకి ప్రజలు ఎవరూ మొబైల్ ఫోన్లు తీసుకురావద్దు
- ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు ఎస్ఐ

జయభేరి, రొళ్ల, అక్టోబర్ 31:

రాజకీయ పార్టీల నాయకులు,అభ్యర్థులు ఎన్నికల నియమ నిబంధనలను పోలింగ్ రోజు ప్రజలు తప్పనిసరిగా పాటించాలని స్థానిక ఎస్ఐ కె. నరసంహుడు సూచించారు. మండల వ్యాప్తంగా 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్, ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) అమలులో ఉన్నందున ఎవరూ గుంపులుగా గుమిగూడరాదన్నారు.ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.పోలింగ్ స్టేషన్ కు ఓటు వేయడానికి వచ్చిన ఓటర్లు మినహా ఇతరులు 100 మీటర్ల పరిధిలోకి రావడం, అక్కడ ఉండడం నిషేధమన్నారు.పోలింగ్ స్టేషన్ పరిసరాల్లో ఇతరులు ఎవరూ ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయరాదని స్పష్టం చేశారు.ఓటు హక్కు వినియోగించుకున్న వెంటనే ఓటర్లు తమ ఇళ్లకు వెళ్లాలని,పోలింగ్ కేంద్రాల వద్ద అనవసరంగా గుమికూడరాదని సూచించారు. పోటీ చేసే అభ్యర్థి లేదా వారి చీఫ్ ఏజెంట్ కు మాత్రమే నిబంధనల ప్రకారం పోలింగ్ స్టేషన్లోకి అనుమతి ఉంటుందని తెలిపారు. వారు కూడా ఒకేసారి ఒక్కరు మాత్రమే వచ్చి, అవసరమైన పరిశీలన అనంతరం వెళ్లిపోవాలని సూచించారు. పోలింగ్ స్టేషన్లోకి ప్రజలు ఎవరూ మొబైల్ ఫోన్లు తీసుకురావద్దని హెచ్చరించారు.పోలింగ్ రోజు పోలింగ్ స్టేషన్ పరిసరాల్లో ఎలాంటి ఎన్నికల ప్రచారం నిర్వహించరాదన్నారు, రాజకీయ పార్టీలకు సంబంధించిన గుర్తులు, కండువాలు ప్రదర్శించడం నిషేధమని ఎస్సై తెలిపారు. సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ఓటర్లను ఓటు వేసేందుకు అనుమతిస్తారని పేర్కొన్నారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ స్పష్టం చేశారు.

అభివృద్ధి సంక్షేమం కొనసాగాలంటే టిడిపి అభ్యర్థులు గెలవాలి

- కన్వీనర్ ఈరన్న, తెలుగు యువత అధ్యక్షుడు బాలకృష్ణ

జయభేరి, రొళ్ల, అక్టోబర్ 31:

మండలంలోని బిజీ హళ్లి పంచాయతీలోని టిడి. పల్లి గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి శ్రావణి, అభ్యర్థుల విజయానికి మద్దతుగా శనివారం మండల కన్వీనర్ ఈరన్న, మడకశిర నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు బాలకృష్ణ తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు ముమ్మర ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా టీడీపీ తరఫున బరిలో ఉన్న అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయన్నారు. సంక్షేమ పథకాలు నిరంతరాయంగా కొనసాగాలన్నా. అర్హులైన ప్రతి ఒక్కరికీ నూతన పింఛన్లు పక్కా గృహాలు మంజూరు కావాలన్నా టీడీపీ అభ్యర్థులు గెలవాలని, సైకిల్ గుర్తుకు ఓటు వేసి జడ్పీటీసీ అభ్యర్థి బి.శ్రావణి, ఎంపీటీసీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు.

జోరుగా కూటమినేతల ఎన్నికల ప్రచారం

జయభేరి, రొళ్ల, అక్టోబర్ 31:

మండలంలో కూటమి అభ్యరుల ఎన్నికల ప్రచారం శనివారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జోరుగా సాగింది. మండలంలోని హులికుంట,రొళ్ల పిల్లిగుండ్లు,గుడ్డగురికి బ్యాడగేర, అవినకుంట హొట్టేబెట్టా,గ్రామాల్లో మాజీ జడ్పిటిసి వి.యం పాండురంగప్ప పంచాయితీ అధ్యక్షులు నారాయణప్ప ఎన్డీఏ కూటమి జడ్పీటీసీ అభ్యర్థి బాలకృష్ణ కుమార్తె శ్రావణి,ఎంపీటీసీ అభ్యర్థి శంకరప్ప కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా అభ్యర్థులు గ్రామాల్లోని ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను ప్రత్యక్షంగా కలుసుకుని,వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు కూటమి అధికారంలోకి వస్తే గ్రామాల్లో తాగునీరు,సీసీ రోడ్లు ,డ్రైనేజీ తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని మండల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామని కూటమి నాయకులు హామీ ఇచ్చారు.

రాంలీలా మార్చ్ కు వెళ్లిన యుగేందర్ రెడ్డి

జయభేరి, దేవరకద్ర :

సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని, ఓటు చోరీని నిరసిస్తూ, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడాలనే నినాదంతో ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో నిర్వహిస్తున్న "చలో ఢిల్లీ - రామ్‌లీలా మార్చ్" కార్యక్రమంలో పాల్గొనేందుకు శనివారం మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మున్సిపాలిటీ వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ఆధ్వర్యంలో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లోని శంషాబాద్ ఎయిర్ పోర్టులో ఎమ్మెల్యే జీఎంఆర్ ను యుగేందర్ రెడ్డి కలసి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

మెడికల్ కాలేజ్ సందర్శనకు దంతాలపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు

- బస్సును ప్రారంభించిన ప్రధాన ఉపాధ్యాయులు పి.వేణు మాధవరెడ్డి

జయభేరి, దంతాలపల్లి, అక్టోబర్ 31 :

మండల కేంద్రంలోని పి ఏం శ్రీ ఉన్నత పాఠశాలలో ఎక్స్పోజర్ విజిట్ లో భాగంగా విద్యార్థిని విద్యార్థులను సూర్యాపేటలో నిఏరియా హాస్పిటల్, మెడికల్ కాలేజ్ సందర్శనకు తీసుకు వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు పి. వేణు మాధవరెడ్డి బస్సును ప్రారంభిస్తూ, మెడికల్ కాలేజీని సందర్శించి అక్కడి విషయాలు నేర్చుకుని విద్యార్థులు స్ఫూర్తి పొందాలని భవిష్యత్తులో విద్యార్థిని విద్యార్థుల కు వైద్య వృత్తిపై అవగాహన పెరిగి మంచి డాక్టర్లు కావాడానికి ఈ ఫీల్డ్ ట్రిప్పులు దోహదపడతాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయిని మంజుల మేడం సురేందర్ గుప్తా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థుల క్రీడా పోటీలు ఘనంగా నిర్వహణ

- దంతాలపల్లిఎంఈఓ శ్రీదేవి

జయభేరి, దంతాలపల్లి, అక్టోబర్ 31 :

మండల కేంద్రంలో శనివారం ప్రత్యేక అవసరాలు (దివ్యాంగ) కలిగిన విద్యార్థుల కోసం మండల స్థాయి క్రీడా పోటీలను ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి (MEO) శ్రీదేవి మేడమ్ అధ్యక్షత వహించి, విద్యార్థులను ప్రోత్సహిస్తూ, వారి ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఇట్టి క్రీడలనుపిడి నాగిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమలోని క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించారు. వివిధ క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన విద్యార్థులకు ముఖ్య అతిథులు మరియు ఉపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. హర్షిక, దీక్షిత, ఎస్.కె అజీమ్, బి గౌతమ్, శ్రేయాన్,బి గణేష్ లను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో పి ఎం శ్రీ పాఠశాలలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు టి.మంజుల,ఎం గణిత,ఐ ఈ ఆర్ పి మహేష్,కె అనిల్, హర్షవర్ధన్ రెడ్డి, పాషా తదితర ఉపాధ్యాయుల సహకారంతో క్రీడా పోటీలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

ఉపాధ్యాయ డిమాండ్ల సాధనకు పిఆర్ టియు రాజీలేని పోరాటం

- ఆత్మీయ సన్మాన సభ లో పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా బాధ్యులు

జయభేరి, దేవరకద్ర :

ఉపాధ్యాయ డిమాండ్ల సాధనకు పి ఆర్ టి యు టి ఎస్ రాజీ లేని పోరాటం చేస్తుందని మహబూబ్ నగర్ జిల్లా పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు జి.మదన్ మోహన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి జి.సుధాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు వి.బుచ్చా రెడ్డిలు ఉద్ఘాటించారు. పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా శాఖ కు ఇటీవల జరిగిన ఎన్నికల్లో రెండవ సారి ఘన విజయం సాధించిన తదుపరి తొలిసారిగా దేవరకద్ర మండల పర్యటనకు వచ్చిన జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు బుచ్చా రెడ్డిలను పి ఆర్ టి యు టి ఎస్ మండల శాఖ అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్ ల ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన సభలో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా జిల్లా బాధ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలోనే అతి పెద్ద ఉపాధ్యాయ ఉపాధ్యాయ సంఘంగా గుర్తింపు పొందిన పి ఆర్ టి యు ఉపాధ్యాయ సమస్యల సాధనకు అలుపెరగని కృషి చేస్తుందని అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు కొత్త పి ఆర్ సి సాధన... సి పి ఎస్ రద్దు... పాత పెన్షన్ పునరుద్ధరణయే ప్రధాన డిమాండ్లుగా పి ఆర్ టి యు టి ఎస్ ఉద్యమిస్తుందని అన్నారు. ఉపాధ్యాయుల హక్కుల సాధనయే లక్ష్యంగా పి ఆర్ టి యు పనిచేస్తుందని అన్నారు. పి ఆర్ టి యు చెప్పింది చేస్తుంది...చేసింది చెప్తుందని అన్నారు. అందుకు గత పి ఆర్ సి లో 30 శాతం ఫిట్ మెంట్ సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. అదే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పించి మెప్పించి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నోటిఫికేషన్ ను సాధించిన ఘనత పి ఆర్ టి యు కు మాత్రమే దక్కుతుందని అన్నారు. ప్రభుత్వం పై ఒత్తిడి పెంచి ఆకర్షనీయమైన ఫిట్ మెంట్ తో పి ఆర్ సి ని సాధిస్తామని ఉపాధ్యాయులకు భరోసా ఇచ్చారు.

ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాపంగా మారిన సి పి ఎస్ ను రద్దు చేసేంత వరకు పి ఆర్ టి యు పోరాటం చేస్తుందని అన్నారు. ఉపాధ్యాయుల హక్కులను పరిరక్షించేది ఒక్క పి ఆర్ టి యు కు మాత్రమే సాధ్యమవుతుందని అన్నారు. కాగా అంతకు ముందు జడ్పీ హెచ్ ఎస్ కోయిల్ సాగర్ లో జరిగిన ఉద్యోగ విరమణ సభలో రామకృష్ణా రెడ్డి కవిత దంపతులను ఘనంగా సన్మానించి అభినందించారు. పాల్గొని సందర్భంగా వై. వి. రావు, అరుణ దేవి దంపతులను ఘనంగా సన్మానించారు. కాగా జిల్లా బాధ్యుల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో కోయిల్ సాగర్ జి హెచ్ యం కె.రమేష్, పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కమిటీ సభ్యులు లయన్ అశ్విని చంద్ర శేఖర్ , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు రఘువర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు ప్రవీణ్ కుమార్,అబ్దుల్ ఖాదర్, సుందర్,మాధురి, గణేష్, కె.మురళీధర్, పురేందర్ రెడ్డి ,నాగార్జున రెడ్డి, సుదర్శన్, రాఘవేంద్ర స్వామి, అనంత రెడ్డి, రుషి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ 'ఇంటింటి ప్రచారం'

- ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని నాయకుల పిలుపు
- నిత్యావసరాలు, విద్యుత్ చార్జీల పెంపుపై కూటమి ప్రభుత్వంపై విమర్శలు

జయభేరి, అగళి, అక్టోబర్ 31 :

వైఎస్ఆర్సిపి ప్రజాప్రతినిధులు మరియు నాయకులు మండలంలో విస్తృత ఇంటింటి ప్రచారం చేపట్టారు. జెడ్పిటిసి అభ్యర్థి రాజమ్మ వెంకటస్వామితో పాటు ఎంపిటిసి అభ్యర్థులు జనకీరామ్ నరసంబుదిలో ఎల్లమ్మ కాంతారాజు, ఆగలిలో శ్రీనివాస్,మరియు రవి చంద్ర పి.బ్యాడగెర్ పంచాయతీ నాగరాజు మధుడి పంచాయతీలో వివిధ పంచాయతీ పాటు తమ తమ ఎంపిటిసి పరిధిలోని గ్రామాలలో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ వైఎస్ఆర్సిపి కరపత్రాలను పంపిణీ చేశారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, 'ఫ్యాన్' గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ప్రచారంలో భాగంగా జడ్పిటిసి అభ్యర్థి రాజమ్మ వెంకటస్వామి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ చార్జీలు విపరీతంగా పెరిగి సామాన్య ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారం పడిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ, సంక్షేమ పాలన తిరిగి రావాలంటే వైఎస్ఆర్సిపి కి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, కల్చర్ వింగ్ రాష్ట్ర కార్యదర్శి మహేంద్రప్ప, మాజీ ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఓటరు మహాశయాలారా.. అభివృద్ధినీ చూసి ఓటు వేయండి

- మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుకు వేసి వేయించి గెలిపించండి.
- తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి మంజుల, జడ్పీటీసీ అభ్యర్థి ప్రమీల

జయభేరి, అగళి, అక్టోబర్ 31 :

మండల పరిధిలోని దొక్కలపల్లి, కొమరేపలీ గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి ప్రమీల ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలుసుకుని తమకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. స్థానిక ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకుంటూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ అభ్యర్థి మంజుల, జడ్పీటీసీ అభ్యర్థి ప్రమీల మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. తాగునీటి సమస్య పరిష్కారం, రహదారుల అభివృద్ధి, పారిశుధ్య మెరుగుదలతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని వెల్లడించారు.

మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థులు తమ తమ గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలను నేరుగా కలుసుకుని తమకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థిస్తున్నారు. ప్రచారంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొంటూ అభ్యర్థులతో కలిసి ఓటర్లను కలుస్తున్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని అభ్యర్థులు పేర్కొన్నారు. రానున్న ఎంపీటీసీ ఎన్నికల్లో తమ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. గ్రామాల అభివృద్ధికి తమకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు ఈ ప్రచార కార్యక్రమంలో ఎంపీటీసీ అభ్యర్థి మంజుల, జడ్పీటీసీ అభ్యర్థి ప్రమీల, మండల అధ్యక్షుడు తిప్పేస్వామి, క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్, సింగల్ విండో అధ్యక్షుడు కుమారస్వామి, మార్కెట్ యార్డు డిరెక్టర్ కేంచు యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్, మాజీ ఎంపిటిసి నాగోజి, మాజీ ఎంపీపీ బసవరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల గైర్హాజరుపై ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

జయభేరి, ఉప్పల్ :

నాచారం డివిజన్ పరిధిలోని ఎర్రగుంట బస్తీ దవాఖానాను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దవాఖానాలో వైద్యులు అందుబాటులో లేకపోవడాన్ని ఎమ్మెల్యే గమనించారు. వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్యులు అందుబాటులో లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ బస్తీ దవాఖానాలు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసినప్పటికీ, వైద్యుల గైర్హాజరు కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలగడం సరికాదని పేర్కొన్నారు. వెంటనే ఈ విషయాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (DMHO) డాక్టర్ ఆనంద్ దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదు చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన ప్రభుత్వ వైద్య సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావుండకూడదని, ముఖ్యంగా పేద ప్రజలకు స్థానికంగానే మెరుగైన వైద్యం అందేలా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు.

ఎమ్మెల్యే జియంఆర్ ఆధ్వర్యంలో ఢిల్లీకి బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు

జయభేరి, దేవరకద్ర :

సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని, ఓటు చోరీని నిరసిస్తూ, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడాలనే నినాదంతో ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో నిర్వహిస్తున్న "చలో ఢిల్లీ - రామ్‌లీలా మార్చ్" కార్యక్రమంలో పాల్గొనేందుకు శనివారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఢిల్లీకి దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు బయలుదేరి వెళ్లారు. దేవరకద్ర సింగిల్ విండో చైర్మన్ కొత్త అరవింద్ కుమార్ రెడ్డి, కౌకుంట్ల మండల పార్టీ అధ్యక్షులు మాది రెడ్డి రాఘవేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ లు కూడా ఢిల్లీకి వెళ్లిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో జై కాంగ్రెస్, జై జియంఆర్ అంటూ పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు నినాదాలు ఇచ్చారు.

మన్యంకొండలో వైభవంగా తిరుచ్చి సేవ

- సాంప్రదాయ రీతిలో చైర్మన్ అళ హరి మధుసూదన్ కుమార్ ఆధ్వర్యంలో పూజలు
- అలంకరణలో భక్తకోటికి దర్శనం ఇచ్చిన స్వామివారు

జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రధాన దేవాలయమైన మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామి వారి తిరుచ్చి సేవ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేవాలయంలో ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చి సేవ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శోభాయమానంగా అలంకరించిన తిరుచ్చి వాహనంపై స్వామివారిని దేవస్థానం పురవీధుల గుండా ఊరేగించారు. పురోహితుల వేదమంత్రాలు, సన్నాయి వైద్యాలు, కాగడాల వెలుతురు, భక్తుల హరినామశ్చరణల మధ్య స్వామి వారి సేవ ముందుకు కదిలింది. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణల ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని తిరిగి మళ్ళీ తిరుచ్చి వాహనం పై గర్భగుడిలోకి ఊరేగింపుగా తీసుకెళ్లి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని రకరకాల పూలు, వివిధ రకాల ఆభరణాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు.ఈ సందర్భంగా స్వామి వారు తిరుచ్చి వాహనంపై అలంకరణలో ఊరేగుతూ భక్తకోటికి దర్శనం ఇచ్చారు. ఈ దృశ్యాన్ని చూసి భక్తులు తన్మయం చెందారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణ ,ఈఓ శ్రీనివాస రాజు, ప్రధాన పూజారులు రాజేష్, నరసింహయ్య, దేవస్థానం పురహితులు, సిబ్బంది, వివిధ ప్రాంతాలనుండి తరలివచ్చిన భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చిన్న నరసింహ ఆకాంక్షనే తెలంగాణ ప్రజలకు బలంగా కోరుకుంటున్నారు

- తెలంగాణ రాష్ట్రం ఏం కోల్పోయిందో ప్రజలకు అర్థమైంది
- కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష
- దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

జయభేరి, దేవరకద్ర :

కేసీఆర్ మళ్ళీ సీఎం కావాలని కోరుకుంటూ ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రానికి పాదయాత్ర చేసిన యువకుడు చిన్న నరసింహను మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సన్మానించి అభినందించారు. మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం గురకొండ గ్రామానికి చెందిన చిన్న నరసింహ అనే యువకుడు కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రానికి పాదయాత్ర చేశాడు.పాదయాత్ర పూర్తి చేసుకోని,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదం తీసుకొని వచ్చిన చిన్న నరసింహను దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.కేసీఆర్ గారి మీద ప్రేమతో, ఆయన పాలన మళ్ళీ కోరుకుంటూ కాలి నడకన వెళ్లాలనే సంకల్పం గొప్పదని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ప్రశంసించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై అభిమానం వెల్లువెత్తుతున్నదనీ ...ఆయన తిరిగి సీఎం కావాలనే ఆకాంక్ష రోజురోజుకూ అందరిలోనూ బలపడుతున్నదన్నారు. చిన్న నరసింహ ఆకాంక్ష నిజమయ్యే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ సుభిక్షంగా ఉందని...మళ్ళీ ప్రజల ఆశీర్వాదంతో కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని మాజీ ఎమ్మెల్యే ఆల రెడ్డి స్పష్టం చేశారు..

నల్గొండ క్రాస్ రోడ్డులో సోహైల్ హోటల్ సీజ్

జయభేరి, హైదరాబాద్ :

హైదరాబాద్‌లోని నల్గొండ క్రాస్ రోడ్డులో ఉన్న సోహైల్ హోటల్‌పై ఫుడ్ సేఫ్టీ అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈరోజు సాయంత్రం 4 గంటల నుంచి హోటల్‌లో తనిఖీలు నిర్వహించిన అధికారులు, ఆహార భద్రత ప్రమాణాల ఉల్లంఘనలు గుర్తించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో సోహైల్ హోటల్‌ను సీజ్ చేసిన ఫుడ్ సేఫ్టీ అధికారులు.. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఎలాంటి వ్యాపార కార్యకలాపాలు నిర్వహించకూడదని హోటల్ యాజమాన్యానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అధికారుల చర్యలతో ప్రస్తుతం హోటల్ మూతపడింది.

పరవాడలో వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ అభ్యర్థుల ఎన్నికల ప్రచార హోరు

● గ్రామ అభివృద్ధే ప్రధాన ధ్యేయం

జయభేరి, పరవాడ:

అనకాపల్లి జిల్లా పరవాడ గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ 1 అభ్యర్థి వర్రీ లక్ష్మి, ఎంపీటీసీ 2 అభ్యర్థి పయిల సన్యాసమ్మల ఎన్నికల ప్రచారం శనివారం ఉదయం నుండి ప్రారంభించారు. పరవాడ ఎంపీటీసీ 1 అభ్యర్థి వర్రీ లక్ష్మి,ఎంపీటీసీ 2 పయిల సన్యాసమ్మ కార్యకర్తలతో కలిసి ఇంటి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలోని శివాలయం రోడ్, చుక్కవారి చేలో, జంక్షన్,కొత్త కాలనీ, జగనన్న కాలనీలో ఆ వీధుల్లో పర్యటిస్తూ స్థానిక ప్రజలను నేరుగా కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పరవాడ మాజీ ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి,మాజీ సర్పంచ్ చుక్కా రాము నాయుడు పాల్గొని అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. నాయకులు, అభ్యర్థులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మమేకమవుతూ రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తు పై వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని వారి ఆదరాభిమానాలను కోరారు. స్థానిక ప్రజలతో మాట్లాడి ఎన్నికల్లో తమ అభ్యర్థులకు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో పయిల అప్పల నాయుడు, పైల సన్యాసి నాయుడు,చుక్కా అప్పల నాయుడు, పైల హరీష్, పయిల అప్పారావు,గండి సత్యనారాయణ, వర్రీ పైడం నాయుడు, బండారు రత్నం, రెడ్డి రామారావు, పైల నాయుడు, వర్రీ నుకేంద్ర , వై.సి.పి కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ఎంపీటీసీ అభ్యర్థి బొంది మసేను విస్తృతంగా ఎన్నికల ప్రచారం

● జడ్పీటిసి ఎంపీటీసీ అభ్యర్థలకు గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఓటర్లకు అభ్యర్ధన

జయభేరి, పరవాడ:

స్థానిక సంస్థల జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రాదేశిక ఎన్నికల నేపథ్యంలో పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం ఎంపీటీసీ 1 స్థానం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి బొంది మసేను ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు.శనివారం ముత్యాలమ్మ పాలెం పంచాయతీ పరిధిలో జాలరిపేట గ్రామంలో వైసిపి ఎంపీటీసీ అభ్యర్థి బొంది మసేను విస్తృతంగా పర్యటిస్తూ నేరుగా ఓటర్లను కలుసుకున్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను, మరియు జడ్పీటీసీ అభ్యర్థి బంధం దేవి లక్ష్మిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా బొంది మసేను మాట్లాడుతూ గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలు తమకు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.ఎంపీటీసీగా తనకు సేవ చేసే అవకాశం కల్పిస్తే నిరంతరం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామాభివృద్ధికి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన, ప్రజల సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ముత్యాలమ్మపాలెం అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని, తనకు ఒక అవకాశం కల్పించి ప్రజా సేవ చేసే అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బొంది మసేను విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బొంది అచ్చిబాబు,సూరాడ స్పీడ్ మసేను,సూరాడ చిన మసేను, సూరాడ నల్ల మసేను,దూడ అప్పారావు,మైలపల్లి బాబురావు,ఒలిశెట్టి కొర్లయ్య, ఒలిశెట్టి రాజు,ఒలిశెట్టి దేముడు, సమ్మంగి అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు

పరవాడలో కూటమి పార్టీల నుండి వైస్సార్సీపీలోకి భారీగా చేరికలు

● పార్టీలోకి సధారంగా ఆహ్వానించిన రాష్ట్ర కార్యదర్శి పైల శీనివాసరావు

జయభేరి, పరవాడ:

అనకాపల్లి జిల్లా పరవాడ గ్రామంలో జనసేన,టీడీపీ పార్టీకి చెందిన 20 మంది జనసైనికులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం పరవాడ వై.సి.పి పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పైల శ్రీనివాసరావు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజల కోసం పార్టీ చేస్తున్న పోరాటాలు, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చే విధానం నచ్చి వైఎస్సార్‌సీపీలో చేరినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. జనసేన పార్టీలో తగిన గుర్తింపు, ప్రాధాన్యత లభించకపోవడంతో అసంతృప్తితో ఉన్న పలువురు నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీ వైపు అడుగులు వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పైల శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం, గుర్తింపు ఉంటాయని తెలిపారు. వైఎస్సార్‌సీపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని పిలుపునిచ్చారు. పరవాడలో జనసేనకు చెందిన కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరడం ప్రస్తుతం స్థానిక రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. రానున్న రోజుల్లో మరికొంత మంది వైఎస్సార్‌సీపీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ యొక్క కార్యక్రమంలో వై.సి.పి నాయకులు పైల రామ చంద్రరావు, చుక్క రవి కుమార్,పిళ్ళా జగదీష్, చుక్కా నాగు,నాగు మిత్ర బృందం, వై.సి.పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాలకొల్లు లో మంత్రి నిమ్మల పరిశీలన

జయభేరి, పాలకొల్లు :

ఆర్నాబ్ తుఫాన్ నేపథ్యంలో పాలకొల్లులోని ఏఎంసి ఇండోర్, పూలపల్లి, అడవి పాలెం విద్యుత్ కేంద్రాలను మంత్రి నిమ్మల రామానాయుడు సందర్శించారు. ప్రస్తుత స్థితిలో నెలరోజులు పట్టే విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ పనులు వారం రోజుల్లోనే జరిగేలా వేగవంతంగా జరుగుతున్న పనులను స్వయంగా పరిశీలించారు. సీఎం చంద్రబాబు రి ఆదేశాలతో పెద్ద ఎత్తున మిషనరీతో పాటు, రాష్ట్రంలోని ఇతర జిల్లాలు, తెలంగాణ, ఒరిస్సా, ఝార్ఖండ్ తదితర ప్రాంతాల నుంచి వచ్చి రాత్రింబవళ్లు నిరంతరంగా శ్రమిస్తున్న విద్యుత్ సిబ్బంది.

కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను ఉపసంహరించుకోవాలి

● పల్లా నరసింహారెడ్డి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

జయభేరి, దేవరకొండ :

ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిపిఐ కార్యాలయం పల్లా పర్వత్ రెడ్డి భవన్లో ఏఐటియుసి జెండాను ఎగరవేసి మాట్లాడుతూ భారతదేశ కార్మిక ఉద్యమ చరిత్రలో ఏఐటియుసి కార్మిక సంఘం ప్రత్యేక స్థానం ఉంది బ్రిటిష్ సామ్రాజవాదానికి వ్యతిరేకంగా దేశ స్వాతంత్ర పోరాటంలో ప్రముఖ పాత్ర వహించింది దేశపారస్రామిక అభివృద్ధిలో కార్మికుల శ్రమ గుర్తింపు లభించాలంటే వారి సమస్యలపై సంఘటిత పోరాటం అవసరం అప్పటికే వివిధ పరిశ్రమంలో పని చేయు కార్మిక వర్గం తక్కువ వేతనాలు పనిగంటలు ప్రమాదకరమైన పారిశ్రామిక హానికరమైన సౌకర్యాలు అభద్రతకు గురి అయ్యేవారు దేశంలో కార్మిక పోరాటాలను జాతీయస్థాయిలో సమన్వయం చేయాల్సిన అవసరం తో 1920 అక్టోబర్ 31 బొంబాయి నగరంలో లో ఏర్పాటు అయ్యింది ఏఐటియుసి ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు లాల లజపతిరాయ్ ఏఐటి యూసి మొదటి అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు జోసెఫ్ బాప్టి దివాన్, చమన్లాల్ వంటి నాయకులు సమస్త నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. 1927లో లో ఈ సంస్థకు అధ్యక్షులు దేశ మొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ సుభాష్ చంద్రబోస్ వి వి గిరి లాంటి స్వాతంత్ర సమరయోధులు అధ్యక్షులు కొనసాగారు కార్మిక సమస్యలపై జాతీయ రాజకీయ చర్చలోకి తీసుకురావడం కార్మికుల సంఘటన శక్తి అవసరాన్ని చాటడం ఈ సంస్థ ప్రారంభ దశలో ప్రధాన లక్షణాలు నిలిచాయి ఉద్యమకా రూలను కార్మిక హక్కులు జాతీయ స్వాతంత్రం సామాజిక సమానత్వం వంటి అంశాలు పరస్పరం ముడిపడి ఉన్నాయి అనంతరం కార్మిక చట్టాలు సామా క భద్రత ప్రభుత్వ రంగ సంస్థల పరిశ్రమ పరిరక్షణ వంటి అంశాలపై తన కర్తవ్యం కొనసాగించి కార్మిక భారత కార్మిక చరిత్రలో ఈ సంస్థ ప్రధానంగా సంతరించుకుని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ, కార్మికులకు అన్యాయం గురిచేస్తుందని పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మార్చి కోడులుగా చోద్యం చూస్తుందని అన్నారు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా వారికి ఉద్యోగ భద్రత పని భద్రత సమాన పనికి సమాన వేతనాలు అమలు చేయకుండా వారితో వెట్టి చాకిరి చేయించుకుంటుందని ఆయన విమర్శించారు రాబోవు కాలం పోరాటాల కాలమని కార్మికుల పోరాటకు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు కార్యక్రమంలో ఏఐటీయూసీ డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జూలూరి వెంకట రాములు డివిజన్ గౌరవ అధ్యక్షులు ఎండి మైనుద్దీన్ నీల వెంకటయ్య మండల కార్యదర్శి అలమునిమల్లయ్య ఆర్టీసీ పి.హరి రాజ మల్లయ్య పొట్ట రామేశ్వరమ్మ గోదాసు కృష్ణయ్య తారమ్మ మల్లమ్మ ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

పరవాడలో కూటమి పార్టీల నుండి వైస్సార్సీపీలో చేరుతున్న కార్యకర్తలు

● రాష్ట్ర కార్యదర్శి పైల శ్రీనివాసరావు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన చుక్క నాగు మిత్రబృందం

జయభేరి, పరవాడ:

అనకాపల్లి జిల్లా పరవాడ గ్రామంలో జనసేన పార్టీకి చెందిన 20 మంది జనసైనికులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం పరవాడ వై.సి.పి పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పైల శ్రీనివాసరావు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజల కోసం పార్టీ చేస్తున్న పోరాటాలు, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చే విధానం నచ్చి వైఎస్సార్‌సీపీలో చేరినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. జనసేన పార్టీలో తగిన గుర్తింపు, ప్రాధాన్యత లభించకపోవడంతో అసంతృప్తితో ఉన్న పలువురు నాయకులు,కార్యకర్తలు వైఎస్సార్‌సీపీ వైపు అడుగులు వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పైల శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం, గుర్తింపు ఉంటాయని తెలిపారు. వైఎస్సార్‌సీపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని పిలుపునిచ్చారు. పరవాడలో జనసేనకు చెందిన కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరడం ప్రస్తుతం స్థానిక రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. రానున్న రోజుల్లో మరికొంతమంది వైఎస్సార్‌సీపీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ యొక్క కార్యక్రమంలో వై.సి.పి నాయకులు పైల రామ చంద్రరావు, చుక్క రవి కుమార్,పిళ్ళా జగదీష్, చుక్కా నాగు,నాగు మిత్ర బృందం, వై.సి.పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు దగ్ధం అయ్యి నిరాశ్రయులైన కుటుంబాన్ని పరామర్శించిన జనసేన పార్టీ నాయకుడు అర్జిల్లి

జయభేరి, పరవాడ:

అనకాపల్లి జిల్లా, పరవాడ మండలం, ముత్యాలమ్మ పాలెం గ్రామంలో షార్ట్ సర్క్యూట్ వలన సుమారు సమయం సాయంత్రం 4గంటల ప్రాంతంలో పూరిల్లు దగ్ధం , విషయం తెలుసుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధిత కుటుంబానికి అన్నీ విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చిన జనసేన పార్టీ నాయకుడు అర్జిల్లి అప్పలరాజు తెలిపారు.ఈ సందర్భంగా అర్జిల్లి అప్పలరాజు మాట్లాడుతూ ఈ యొక్క విషయాన్ని పరవాడ మండల అధికారాల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని ,అలాగే జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు దృష్టికి తీసుకు వెళ్లి బాధిత సూరాడ గంగాభవాని కుటుంబానికి అన్ని విధాలుగా ప్రభుత్వం నుండి అందవలసిన నష్టపరిహారం అందేలా అలాగే పూర్తి న్యాయం జరిగేలా బాధ్యతను తీసుకున్నాను హామీ ఇవ్వడం జరిగింది. సూరాడ గంగాభవాని తాతబాబు దంపతులకు ముగ్గురు సంతానం,రోజు ఇల్లు గడవడమే కష్టం అనుకున్న తరుణంలో ఇల్లు దగ్ధం అవడం వలన పూర్తిగా నిరాశ్రయులై రోడ్డున పడ్డారని ఆర్జిల్లి అప్పలరాజు అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ జన సైనికులు బొంది దుర్గారావు, చింతకాయల ముత్యాలు, తితి రాజు, శ్రీను, నూకరాజు, అమర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సమైక్యతకు మార్గదర్శి సర్దార్ పటేల్

● గజ్వేల్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

జయభేరి, గజ్వేల్, అక్టోబర్ 31 :

పట్టణంలోని ఎయిర్‌టెల్ టవర్ సమీపంలో గజ్వేల్ యూత్ హిందూ సోదరుల ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కళ్యాణ్‌కార్ పద్మాబాయ్ నర్సింగరావు మాట్లాడుతూ.. 1875 అక్టోబర్ 31న జన్మించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని, స్వతంత్ర భారతదేశ తొలి ఉప ప్రధానమంత్రిగా, హోంశాఖ మంత్రిగా దేశ సమగ్రతకు విశేష కృషి చేశారని కొనియాడారు. దేశంలోని 560 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి జాతీయ సమైక్యతకు పునాది వేసిన మహనీయుడని పేర్కొన్నారు. బార్డోలీ సత్యాగ్రహంలో రైతులను, మహిళలను ఏకతాటిపైకి తీసుకువచ్చి పోరాటాన్ని విజయవంతం చేయడంతో ప్రజలు ఆయనకు 'సర్దార్' బిరుదును అందించారని గుర్తు చేశారు. హైదరాబాద్ సంస్థానాన్ని నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి చేసి భారతదేశంలో విలీనం చేయడంలో పటేల్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధికి, తెలంగాణ ప్రగతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తోట అమరేందర్ రావు, మంతూరి నాగరాజు, బాలకుమార్ సుంకరి, రమణ బొమ్మ, జనార్ధన్, కాశమైన సందీప్ కుమార్, అరవింద్, బారు అరవింద్, యాదగిరి, కనకరాజు, వెంకట రాజు తదితరులు పాల్గొన్నారు.

భారతరత్న సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి వేడుకలు

జయభేరి, దేవరకొండ :

స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ తొలి ఉప ప్రధాన మంత్రి, భారతరత్న సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సందర్భంగా మునిసిపల్ చైర్మన్ శ్రీమతి పున్న శైలజ వెంకటేశ్వర్లు ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, దేశంలోని వందలాది సంస్థానాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి అఖండ భారతదేశ నిర్మాణానికి విశేష కృషి చేసిన ఉక్కుమనిషి సర్దార్ పటేల్ ని కొనియాడారు. సర్దార్ పటేల్ సేవలను స్మరిస్తూ వారి జయంతిని పురస్కరించుకుని నిర్వహించే 'జాతీయ ఐక్యతా దినోత్సవం' సందర్భంగా దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని చైర్మన్ పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ రామదుర్గా రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మునిసిపల్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణవేణి పాఠశాలలో ప్రతిభ వికాసం

● ఆకట్టుకున్న ప్రవచనం డాక్టర్ గరికిపాటి నరసింహారావు

జయభేరి, దేవరకొండ :

దేవరకొండ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఆధ్యాత్మిక వేత్త పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ గరికిపాటి నరసింహారావు శనివారం పాఠశాలలో విద్యార్థుల ప్రతిభా వికాసం పై ప్రవచనాలు చేశారు. ఈ ప్రసంగంలో భాగంగా విద్యార్థులు ఆనాటి కాలం ఈనాటి కాలం విద్యార్థులు ఎలా ఉన్నారు ఆనాటి విద్యార్థులు తల్లిదండ్రుల పట్ల గురువుల పట్ల పెద్దలపట్ల గౌరవ మర్యాదలు ఉండేవని వారు గుర్తు చేసుకొని మాట్లాడారు నాటి కాలం విద్యార్థులు గురువులు చెప్పే ప్రతి దానికి శ్రద్ధగా వినాలని తల్లిదండ్రులను గురువులను గౌరవించాలని వారు పేర్కొన్నారు. విద్యార్థులు గొప్ప చదువులు చదివి ఉన్నత చదువులు చదివి గొప్పవారు కావాలని వారు మంచి కథలతో వివరించారు అదేవిధంగా వందేమాతరం 150 సంవత్సరాలు నిండిన సందర్భంగా వారు వందేమాతరం నినాదాన్ని ఇచ్చి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి పాఠశాల చైర్మన్ ఎం ఎం షరీఫ్, సీఈవో శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ రాజకుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ నవీన్ గౌడ్ ఉపాధ్యాయులు విద్యార్థి తల్లిదండ్రులు పట్టణ ప్రముఖులు పాల్గొని విజయవంతం చేశారు.

బ్లాస్టింగ్లతో మల్లన్న సాగర్ కట్టను కూల్చే భారీ కుట్ర

జయభేరి, గజ్వేల్, అక్టోబర్ 31 :

మల్లన్నసాగర్ రిజర్వాయర్ కట్ట వద్ద ప్రెస్ మీట్ పెట్టి అబద్దాలు చెప్పిన తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఇంజనీర్ శివధర్మతేజ్ చీప్ మాటలను తీవ్రంగా ఖండించారు.

చీప్ మాటలు మాట్లాడిన చీఫ్ ఇంజనీర్

హెచ్ఎండబ్ల్యూఎస్ డైరెక్టర్ మహేష్ రేవంత్ రెడ్డికి, మెగా కంపెనీ యాజమాన్యం కృష్ణారెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి తాబేదారులుగా మారి ఇరిగేషన్ శాఖ, పోలీస్ శాఖ, తిప్పారం గ్రామపంచాయతీ అనుమతి లేకుండా పంప్ హౌస్ నిర్మాణాన్ని చేపట్టడం చాలా దుర్మార్గం. వెంటనే ప్రెస్ మీట్ లు పెట్టి చెప్పిన తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ శివధర్మ తేజ, హెచ్ఎమ్ డబ్ల్యూ ఎస్ డైరెక్టర్ మహేష్ వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బే షరతుల క్షమాపణ చెప్పాలి. లేనిపక్షంలో మీపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని న్యాయస్థానాలను ఆశ్రయిస్తాం.

వంటేరు ప్రతాప్ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్

తిప్పారం సమీపంలో మల్లన్న సాగర్ రిజర్వాయర్ వద్ద మూసీ నది సుందరీకరణ కోసం నిర్మిస్తున్న హెచ్ఎం డబ్ల్యూ ఎస్ పంప్ హౌస్ నిర్మాణం చేస్తున్న ప్రదేశానికి వచ్చిన నీటి పారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ శివధర్మతేజ్, మరియు హెచ్ఎమ్డబ్ల్యూఎస్ అండ్ ఎస్ బి ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు, గజ్వేల్ మీడియా మిత్రులు అడుగుతున్న ప్రశ్నలకు బాధ్యత కలిగిన అధికారులు పొంతనా లేని సమాధానాలు ఇస్తూ సరియైన సమాధానం లేకుండా మాట్లాడడం చాలా సిగ్గుచేటని మండిపడ్డారు. మల్లన్న సాగర్ రిజర్వాయర్ 200 మీటర్ల లోపు చట్టానికి విరుద్ధంగా, అనధికారికంగా, చేస్తున్న బ్లాస్టింగ్ లకు ఇరిగేషన్ శాఖ, పోలీస్ శాఖ, గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు పరిశీలన చేసి ప్రభుత్వానికి చెప్పిన, మీడియాలో వచ్చిన, రోజు వచ్చిన తెలంగాణ నీటి పారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ చీఫ్ మాటలు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు తప్పుడు సమాచారం ఇవ్వడం చాలా దారుణమని మండిపడ్డారు.

ఎన్డీఏ కూటమిని గెలిపిస్తే తిరుపతి ప్రపంచ స్థాయి అభివృద్ధి చెందుతుంది

- తిరుపతిని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతాం

జయభేరి, తిరుపతి :

తిరుపతిని అభివృద్ధి చేసిన ఘనత ఎన్టీ రామారావు,నారా చంద్రబాబు నాయుడు కె దక్కుతుందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ అన్నారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.నరసింహ యాదవ్ మాట్లాడుతూ సిమ్స్ హాస్పిటల్, బోర్డు,మహిళా ప్రాంగణం,మహిళా విశ్వవిద్యాలయం,తిరుపతి తిరుమలను అభివృద్ధి చేసిన ఘనత వీరికే దక్కుతుందన్నారు. నేడు జరగనున్న స్థానిక సంస్థ ఎన్నికలలో మేయర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జీబి శ్రీనివాసుని, కార్పోరేటర్స్ ని తిరుపతి ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే తిరుపతిని మరింత దర్శనగరంగా తీర్చిదిద్దుతారని అన్నారు.ఎన్డీఏ కూటమి రెండున్నర సంవత్సరాల కాలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత గ్యాస్ సిలిండర్, ఎలక్షన్ టైం లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందు కెళ్తున్నామన్నారు. తిరుపతికి వెంకటేశ్వర స్వామి భక్తులు దర్శనానికి ప్రపంచ దేశాల నుండి అనేక మంది భక్తులు వస్తుంటారని ,వారికి భద్రత,వసతి కల్పించిన ఘనత నందమూరి తారక రామారావు,చంద్రబాబు నాయుడుకి దక్కుతుందన్నారు. వీరి పాలనలో రాజకీయ ముఖచిత్రంలో తిరుపతిలోని అన్నీ కులాలకు సముచిత న్యాయం జరిగేదని,ప్రస్తుతం వైఎస్ఆర్సీపి కులాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నదని ఆరోపించారు. వారు ఎంత కులాల మధ్య చిచ్చు పెట్టి రెచ్చగొట్టే కార్యక్రమాలు చేసిన టిడిపి,బిజెపి,జనసేన,దిగజారి రాజకీయాలు చేయదన్నారు. ఎలక్షన్ల టైం లో తిరుమల స్వామివారి పింక్ డైమండ్ ను రాజకీయాలకు వాడుకొని, గెలిచిన తర్వాత ఎక్కడ పింక్ డైమండ్ ప్రస్తావన తేలేదన్నారు. వ్యాపారవేత్తలు,ఉద్యోగస్తులు, తిరుపతి ప్రజలకు ప్రశాంతంగా సేవ చేయడానికి, మరింత అభివృద్ధిని ఆకాంక్షించే ప్రజలందరూ ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి,అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వాములు కావాలన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కేంద్రాన్ని సందర్శించిన ఉప్పల్

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

జయభేరి, ఉప్పల్ :

హబ్సిగూడ డివిజన్ BRS పార్టీ ఆధ్వర్యంలో శ్రీనివాసపురం లేబర్ అడ్డ వద్ద ఏర్పాటు చేసిన హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కేంద్రాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించి, నమోదు చేసుకోవడానికి వచ్చిన పట్టభద్రులతో మాట్లాడారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవడానికి ముందుగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. పట్టభద్రులందరికీ ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లను నమోదు చేసుకునేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ BRS పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాచారం డివిజన్‌లో BRS పార్టీ సీనియర్ నాయకులు మేడల మల్లికార్జున్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కేంద్రాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించి, నమోదు కోసం వచ్చిన పట్టభద్రులతో మాట్లాడారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటరుగా తమ పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల ఓటు హక్కు ఎంతో కీలకమని, ఎవరూ తమ ఓటు హక్కును కోల్పోకుండా ప్రతి ఒక్కరూ ముందస్తుగా నమోదు చేసుకోవాలని కోరారు. అలాగే ఓటరు నమోదు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహిస్తున్న మెడల మల్లికార్జున్ గౌడ్, నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్ స్థానిక నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు పాల్గొన్నారు.

సిద్ధిపేట జిల్లా ను కరువు జిల్లాగా ప్రకటించాలి

- సిద్ధిపేట జిల్లా పై కక్ష కట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- రైతుబంధు సమితి రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ దేవి రవీందర్

జయభేరి, గజ్వేల్, అక్టోబర్ 31 :

గజ్వేల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైతుబంధు సమితి రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ దేవి రవీందర్ మాట్లాడుతూ సిద్ధిపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కరువు మండలాల ప్రకటనలో సిద్ధిపేట జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు మంత్రుల నియోజకవర్గాలలో కరువు మండలాల ఎక్కువగా ప్రకటించుకుని మిగతా నియోజకవర్గ మండలాలను పట్టించుకోలేదు మంత్రుల మండలాలలో మాత్రమే కరువు ఉందా మిగతా నియోజకవర్గాలలో కరువు లేదా ఏ ప్రాతిపాదికన కరువు మండలాలను ప్రకటించా రో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేయాలన్నారు వర్షాభావం లేక అరకొర కరెంటుతో రాష్ట్ర ప్రభుత్వం కరెంటు సరిగా ఇవ్వక రైతులు వేసిన పంటలు నామ మాత్ర పంటలు లతో రైతులు అల్లాడుతున్నారు అయినా కూడా సిద్ధిపేట జిల్లాకు అన్యాయం చేసే విధంగా కొన్ని మండలాలనే ప్రకటించి మిగతా మండలాలను గాలికి వదిలేశారు వర్షాలు లేక ప్రభుత్వం సరిగా కరెంటు ఇవ్వక వేసిన కొద్దిపాటి పంట పంట చేతికొచ్చి వరి కోతలు కోస్తున్నప్పటికీ ఇప్పటివరకు గ్రామాలలో వడ్ల కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేయక పోవడంతో రైతులు దళారుల కమ్మి నష్టపోతున్నారు గ్రామాలలో వెంటనే వడ్ల కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేసి పండిన కొద్దిపాటి పంటనైనా రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని అన్నారు ప్రభుత్వం సిద్ధిపేట జిల్లా పై కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే కరువు మండలాల ప్రకటనలో తీవ్ర అన్యాయం చేశారు వెంటనే సిద్ధిపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం జిల్లా కన్వీనర్ అడిగే అశోక్ రాయవరం సర్పంచ్ రమేష్ గౌడ్ నెంటూర్ సర్పంచ్ నాగరాజు ధర్మారెడ్డి పల్లి సర్పంచ్ శ్రీనివాస్ మాజీ సర్పంచ్ గణేష్ బిఆర్ఎస్ నాయకులు శ్రీశైలం గాలింక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

- నరేందర్ రెడ్డి, సర్దార్ ఖాన్, నాయిని యాదగిరి

జయభేరి, గజ్వేల్, అక్టోబర్ 31 :

భారతదేశ ఐక్యత, సమగ్రత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన భారత ఉక్కు మనిషి మాజీ కాంగ్రెస్ పార్టీ చార్య అధ్యక్షుడు సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ సీనియర్ నాయకులు నాయిని యాదగిరి పిలుపునిచ్చారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్దార్ ఖాన్ మాట్లాడుతూ, భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పటేల్ గారు కీలక పాత్ర పోషించారని, స్వాతంత్ర్యం అనంతరం వందలాది సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి దేశ ఐక్యతకు పునాది వేశారని పేర్కొన్నారు. రైతాంగ సమస్యలపై పోరాడిన గొప్ప నాయకుడిగా, దేశ సమగ్రత కోసం కృషి చేసిన మహనీయుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. నేటి సమాజంలో కులమతాలకు అతీతంగా ప్రజలందరూ ఐక్యంగా ఉండాలని, యువత దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం వంటి విలువలను అలవర్చుకోవాలని సూచించారు. సర్దార్ పటేల్ గారి జయంతిని జాతీయ ఐక్యతా దినోత్సవంగా జరుపుకుంటున్న సందర్భంగా దేశ ఐక్యత, సమగ్రత, సామాజిక సామరస్యం కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ విష్ణువర్ధన్ రెడ్డి ఉపేందర్ రెడ్డి రమేష్ రాముల గౌడ్ , గుంటుకు శీను, గాడిపల్లి శీను, రేగొండ గౌడ్, చెప్యాల శేఖర్, అంజద్,షరీఫ్, సారిక రెడ్డి, వహీద్, బెజగామా బాబు, జూపల్లి లక్ష్మణ్ జాంగిర్, షకీల్,గుండు లక్ష్మణ్, అక్కారం యాదగిరి, శ్రీగిరిపల్లి కుమార్ డప్పు గణేష్, కొడాకొండ్ల బాలు, సమీర్,ప్రమోద్, గజ్వేల్ మాజీ ఉపసర్పంచ్ నంగునూరి సత్యనారాయణ నాయకులు ఐతాసత్యం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కరుణాకర్ రెడ్డికి బలిజలు గుర్తొచ్చింది ఎలక్షన్ల కోసమే!

- కుప్పాల గిరిధర్ కుమార్ మండిపాటు

జయభేరి, తిరుపతి :

మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి నిన్నటి రోజున బలిజ సామాజిక వర్గానికి చేసిన విజ్ఞప్తి, మాట్లాడిన తీరును తిరుపతి బలిజ నాయకులు కుప్పాల గిరిధర్ కుమార్ తీవ్రంగా ఖండించారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు కుప్పాల గిరిధర్ కుమార్ మాట్లాడుతూ తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఎలక్షన్ సమయంలో మాత్రమే కరుణాకర్ రెడ్డికి బలిజల ఔన్నత్యం, సోదర భావం,సామరస్యం ఎలక్షన్ల టైం లో గుర్తుకు రావడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.గతంలో బలిజ కులస్తులను తీవ్రంగా ఇబ్బంది పెట్టిన ఘనత కరుణాకర్ రెడ్డికే దక్కుతుందన్నారు.

లీలా మహల్ సెంటర్

శ్రీకృష్ణదేవరాయల కాంస్య విగ్రహానికి బదులుగా నాసిరకం ఫైబర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని, రూ. 23 లక్షలు కూడా విలువ చేయని దానికి ఏకంగా రూ. 18 లక్షల బిల్లులు చేసుకుని అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు.మాజీ ఎమ్మెల్యే,మాజీ టీటీడీ చైర్మన్ అయినటువంటి చదలవాడ కృష్ణమూర్తి, మాజీ ఎమ్మెల్యే వెంకటరమణ, సుగుణమ్మలతో పాటు సామాజికవర్గ నాయకులను,కత్తుల కుటుంబీకులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేసిన విషయం మర్చిపోయారా? అని ప్రశ్నించారు.దుష్ట శక్తులను అణచివేసే మహాశక్తిగా, కాలకేయులను తుదముట్టించిన 'బాహుబలి' తరహాలో జెబీ శ్రీనివాస్ వస్తున్నారని తెలిపారు.బలిజ సామాజికవర్గం, ప్రజలందరూ ఆలోచించి కూటమి మేయర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జెబీ శ్రీనివాసుని, ఎన్డీఏ కోట మీ బలపరిచిన కార్పొరేటర్స్ ని,అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బలిజ నాయకులు బత్తిన మధుబాబు, ఆముదాల తులసి, కృష్ణయ్య, నీలాద్రి, ప్రసాద్ ,వెంకీ తదితరులు పాల్గొన్నారు.

పటేల్ కుంట చెరువులోకి ఇక మురుగునీరు చేరదు

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవతో మురుగునీటి డైవర్షన్ పనులు పునఃప్రారంభం!

జయభేరి, ఉప్పల్ :

చాలా రోజులుగా నిలిచిపోయిన పటేల్ కుంట చెరువులోకి వచ్చే మురుగునీటిని డైవర్షన్ పైపులైన్ ద్వారా చెరువు బయటకు మళ్లించే పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు పునఃప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇరిగేషన్ అధికారులతో కలిసి పటేల్ కుంట చెరువు వద్ద నిర్మించిన సీవరేజ్ డైవర్షన్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ డైవర్షన్ పనులు పూర్తయితే చెరువులోకి మురుగునీరు చేరకుండా నివారించవచ్చని, కేవలం వర్షపు నీరు మాత్రమే చెరువులోకి చేరేలా అవసరమైన ఏర్పాట్లు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా, ఇప్పటికే చెరువు కట్టపై ఉన్న 2.5 MLD సామర్థ్యం కలిగిన STPకి అదనంగా మరో 5 MLD సామర్థ్యంతో నూతన STP నిర్మాణ పనులు కూడా ప్రారంభమయ్యాయని, తద్వారా శుద్ధి చేసిన నీటిని మాత్రమే చెరువులోకి విడుదల చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. త్వరలోనే చెరువులో పేరుకుపోయిన పూడికను తొలగించి, హెచ్ఎంటీ నగర్ చెరువు తరహాలో పటేల్ కుంట చెరువును కూడా సుందరీకరించి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక బస్తీ వాసులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, మేడల మల్లికార్జున్ గౌడ్, ఇరిగేషన్ ఈఈ మల్లేష్, డీఈ సాయి సుధాకర్, ఏఈ రాఘవేంద్ర, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక బస్తీ వాసులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుని కుటుంబాన్ని పరామర్శించిన మాదాసు శ్రీనివాస్

జయభేరి, గజ్వేల్, అక్టోబర్ 31 :

ధర్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు శ్రీరామ్ ఎల్లం తల్లి నర్సమ్మ అనారోగ్యంతో నిన్న మృతి చెందారు. విషయం తెలుసుకున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఈరోజు మాజీ వైస్ ఎంపీపీ కృష్ణ గౌడ్, సర్పంచ్ శ్రీనివాస్‌తో కలిసి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.నర్సమ్మ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా వారి వెంట మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, నాయకులు మాధవ రెడ్డి, శ్రీరామ్ నర్సింలు, నాగరాజు తదితరులు ఉన్నారు.

గజ్వేల్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

- ఘనంగా నివాళులర్పించిన టిఆర్ఎస్ నాయకులు ఇంద్ర గౌడ్



జయభేరి, గజ్వేల్, అక్టోబర్ 31 :

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో భారతదేశ ఉక్కు మనిషి, స్వతంత్ర భారత్ తొలి ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన పార్టీ గజ్వేల్ నియోజకవర్గం నాయకులు సిలివేరి ఇంద్ర గౌడ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సిలివేరి ఇంద్ర గౌడ్ మాట్లాడుతూ భారతదేశ ఐక్యతకు, సమగ్రతకు మూలస్తంభం సర్దార్ వల్లభాయ్ పటేల్. దేశ స్వాతంత్ర్యం అనంతరం 560కి పైగా ఉన్న సంస్థానాలను విలీనం చేసి, అఖండ భారతదేశాన్ని నిర్మించిన మహోన్నత నాయకుడు ఆయన. అందుకే ప్రపంచవ్యాప్తంగా ఆయనను 'ఉక్కు మనిషి' (ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియా) అని కొనియాడుతారు. హైదరాబాద్ సంస్థానాన్ని భారత్ యూనియన్‌లో విలీనం చేయడంలో ఆయన చూపిన చొరవ, ధైర్యసాహసాలు తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయం. ఆయన ఆశయాలు, జాతీయ భావాలు నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకం. ప్రతి ఒక్కరూ సర్దార్ పటేల్ చూపిన ఐక్యతా మార్గంలో నడుస్తూ దేశాభివృద్ధికి, సమాజ శ్రేయస్సుకు తోడ్పడాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన పార్టీకి చెందిన స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు పట్టణ ప్రముఖులు విశేషంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ పట్టణ సీనియర్ నాయకులు అలిపాష, కనకచారి, గణేష్ పాల్గొన్నారు.

ప్రతి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి



జయభేరి, చింతపల్లి :

అర్హులైన ప్రతి పట్టభద్రుడు వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు.తీదేడు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టబద్రుల ఓటర్ల ఇంటింటికి వెళ్ళి ఓటు అప్లికేషన్ చేసుకోవాలని ఆమె కోరారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...పట్టభద్రుల ఓటు హక్కు ప్రజాస్వామ్య బలోపేతానికి పునాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ముఖ్యంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్ తన ఓటు హక్కును వినియోగించుకునేలా ముందుగా ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు.డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన ప్రతి ఒక్కరూ అవసరమైన ధ్రువపత్రాలతో నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.గ్రామంలోని యువత,ఉద్యోగులు,మహిళా పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఉలుపాల శేఖర్ రెడ్డి,వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి, మాదగోని కృష్ణ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిమర్ల శ్రీను యాదవ్,మెరిక శంకరయ్య, ఉడుత శంకరయ్య యాదవ్,వీరమల్ల జగదీష్,వీరమల్ల మధు,గంటెల ఆంజనేయులు, మొరుపోజు రాజు మునగాల అశోక్,వలమోని వెంకటయ్య,నేలపట్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

రెజోనెన్స్ స్కూల్ లో సమ్మిట్ ప్రదర్శన

జయభేరి, ఉప్పల్ :

ఉప్పల్ భాగయత్ లోని రెజోనెన్స్ స్కూల్ లో సమ్మిట్ ప్రదర్శన ప్రిన్సిపల్ మాధురి గారి ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. సైన్స్ మరియు గణితం, తెలుగు, బయాలజీ, సంగీతం, వివిధ విభాగాలలో విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారి రంగాలలో ప్రతిభను ఆధారంగా విద్యార్థుల స్వయంగా ప్రాజెక్టు వర్క్ తయారుచేసి స్కూల్ ఆవరణంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు హాజరుఅయ్యారు.వీరు తయారు చేసిన ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. ప్రిన్సిపల్ మాధురి గారు మాట్లాడుతూ విద్యార్థులు వారికి ఇష్టమైన రంగాలలో వారి వారి ప్రతిభను గొప్పగా ప్రదర్శించారు అని విద్యార్థులను అభినందించారు.వారి ప్రతిభ ఆధారంగా విద్యార్థులకు బహుమతులు అందచేశారు.

ఆదివారం
01-11-2026
www.jayabheridaily.com

‘ఆదర్శ కుటుంబం’ విడుదలకు మళ్లీ బ్రేక్ పడనుందా...

విక్టరీ వెంకటేశ్ కథానాయకుడిగా, శ్రీనిధి శెట్టి కథానాయికగా మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తెరకెక్కించిన కుటుంబ కథాచిత్రం ‘ఆదర్శ కుటుంబం’ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ సినిమాను అక్టోబర్ 30న విడుదల చేయాలని చిత్ర బృందం నిర్ణయించింది. ఈ క్రమంలోనే ప్రీ రిలీజ్ వేడుకను కూడా నిర్వహించారు. అయితే తాజాగా ఈ సినిమా విడుదల తేదీపై మరోసారి సందిగ్ధత నెలకొందనే ప్రచారం వినిపిస్తోంది. వెంకటేశ్, త్రివిక్రమ్ కలయికలో వస్తున్న సినిమా కావడంతో ‘ఆదర్శ కుటుంబం’పై మంచి అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రాన్ని అక్టోబర్ 30న థియేటర్లలోకి తీసుకురావాలని మేకర్స్ ఇప్పటికే ఖరారు చేశారు. ప్రచార కార్యక్రమాలను కూడా వేగవంతం చేశారు. అయితే ఆంధ్రప్రదేశ్‌లో తుఫాన్ ప్రభావం సినిమా విడుదలపై పడే అవకాశం ఉందని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. తుఫాన్ కారణంగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితులు నెలకొన్నట్లు తెలుస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో సినిమా విడుదలైనప్పటికీ ప్రేక్షకులు థియేటర్లకు రావడం తగ్గవచ్చనే ఆందోళన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా తొలిరోజు వసూళ్లపై ప్రభావం పడే అవకాశాలున్నాయని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. సాధారణంగా పెద్ద సినిమాల విడుదల సమయంలో వాతావరణ పరిస్థితులు కూడా కీలకంగా మారుతుంటాయి. భారీ వర్షాలు, రవాణా సమస్యలు ఉంటే ప్రేక్షకులు థియేటర్లకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుంది. ‘ఆదర్శ కుటుంబం’ విడుదల సమయంలోనూ ఇలాంటి పరిస్థితులు ఎదురైతే వసూళ్లపై ప్రభావం పడవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే తుఫాన్ ప్రభావం కారణంగా సినిమా విడుదలను మరోసారి వాయిదా వేయాలని చిత్ర బృందం నిర్ణయించిందనే విషయంపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన లేదు. విడుదల తేదీలో మార్పు ఉంటుందా? లేక ముందుగా ప్రకటించినట్టుగానే అక్టోబర్ 30న సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తారా? అనేది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ సినిమా విడుదలపై అభిమానులు ఆశలు పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో మేకర్స్ తీసుకునే తుది నిర్ణయం కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. అధికారిక ప్రకటన వచ్చే వరకు విడుదల తేదీ మార్పుపై వస్తున్న వార్తలను ప్రచారంగానే చూడాలి.

సరికొత్త టాక్‌షో ‘మెగావర్స్’?

అగ్ర నటుడు చిరంజీవి ‘మెగావర్స్’ పేరుతో ఓ సెలబ్రిటీ టాక్ షో ను నిర్వహించబోతున్నట్లు గత కొంతకాలంగా వార్తలొస్తున్న విషయం తెలిసిందే. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో ఈ టాక్‌షో స్ట్రీమింగ్ కానుంది. తాజా సమాచారం ప్రకారం మంగళవారం ఈ టాక్‌షో తాలూకు షూటింగ్ ప్రారంభమైందని తెలిసింది.తొలి ఎపిసోడ్‌లో ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం, సునీల్, సత్య పాల్గొన్నారని సమాచారం. దాదాపు 15 ఎపిసోడ్స్‌తో ఈ టాక్‌షో తొలి సీజన్‌కు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. అయితే ఈ టాక్‌షో విషయమై ఇప్పటివరకూ ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఇప్పటికే బాలకృష్ణ ‘అన్‌స్టాపబుల్’, జగపతిబాబు ‘జయమ్ము నిశ్చయమ్మురా’ వంటి టాక్‌షోలతో ప్రేక్షకుల ఆదరణ చూరగొంటున్నారు. ఈ నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవి ఓటీటీ ప్రపంచంలోకి ఎంట్రీ ఇస్తూ టాక్‌షోకు హోస్ట్‌గా వ్యవహరిస్తుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. గతంలో చిరంజీవి ‘మీలో ఎవరు కోటీశ్వరుడు’ కార్యక్రమానికి హోస్ట్‌గా వ్యవహరించిన విషయం తెలిసిందే.

డేంజర్ జోన్‌లో మిల్కీ బ్యూటీ కెరీర్..



తన కెరీర్‌ను కాపాడుకోవాలంటే బోల్డ్ స్టెప్ తీసుకోక తప్పదని మిల్కీ బ్యూటీ తమన్నా గట్టిగా డిసైడ్ అయిపోయారా..? అందుకే తన 18 ఏళ్ళ ప్రయాణంలో ఎన్నడూ లేనంతగా వరుసపెట్టి బోల్డ్ సినిమాలను ఓకే చేస్తున్నారా..? రాగిణి ఎంఎంఎస్ 3 సినిమానే ఎక్స్‌ట్రీమ్ అనుకుంటే.. దాన్ని మించిన మరో డర్టీ పిక్చర్‌లో తమన్నా నటించబోతున్నారా..? అసలు మిల్కీ బ్యూటీ ప్లాన్ ఏంటి..? ఇండస్ట్రీకి వచ్చాక దాదాపు 18 ఏళ్ళ పాటు నో కిస్సింగ్ పాలసీ ఫాలో అయ్యారు తమన్నా. కానీ తన రూట్ పూర్తిగా మార్చేశారిప్పుడు. ఆ మధ్య వచ్చిన లస్ట్ స్టోరీస్ 2 వెబ్ సిరీస్‌లో పాత రూల్స్ అన్నీ పక్కనపెట్టి లిప్‌లాక్ సీన్స్‌తో పాటు ఇంటిమేట్ సీన్స్‌లో నటించి అందరికీ షాక్ ఇచ్చారు. అదే బాటలో వెళ్తూ రాగిణి ఎంఎంఎస్ 3 లాంటి పక్కా బోల్డ్ అండ్ హారర్ సినిమాలో నటిస్తున్నారు. రాగిణి ఎంఎంఎస్ ఫ్రాంచైజీలోనే ఇంటిమేట్ సీన్స్‌కు ఏమాత్రం కొదవ ఉండదు.. పార్ట్ 3లోనూ తమన్నా గ్లామరస్‌గా కనిపించబోతున్నారని తెలుస్తుంది. ఇది సెట్స్‌పై ఉండగానే ది డర్టీ పిక్చర్ 2లోనూ హీరోయిన్‌గా తమన్నాని తీసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. విశేషం ఏంటంటే ఈ రెండు బోల్డ్ ప్రాజెక్టులను నిర్మిస్తున్నది ఏక్తా కపూరే. మొత్తానికి కెరీర్‌లో ఖాళీ అనే పదమే లేకుండా ఎలాగోలా బిజీగా ఉండటమే లక్ష్యంగా మిల్కీ బ్యూటీ అడుగులేస్తున్నారు. కుదిరితే హీరోయిన్ ఆఫర్స్, లేదంటే క్రేజీ స్పెషల్ సాంగ్స్, అదీ కాకపోతే ఓటీటీ వెబ్ సిరీస్‌లు, ఇవేవీ కాదంటే ఇలాంటి బోల్డ్ సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నారు. ఏదేమైనా 35 దాటాక తమన్నా గేర్ మార్చి వరుస ఆఫర్లతో ఇండస్ట్రీని షేక్ చేస్తుండటం విశేషం.

చేతిలో ఏకంగా అరడజను సినిమాలు..

హీరోలతో పోల్చితే సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్ల కెరీర్ చాలా తక్కువగా ఉంటుంది. వరుసగా రెండు, మూడు ఫ్లాపులు పడితే చాలు హీరోయిన్లకు అవకాశాలు కరవవుతాయి. ఫలితంగా సినిమా ఇండస్ట్రీ నుంచి ఫేడవుట్ అయిపోతారు. అయితే టాలీవుడ్ హీరోయిన్ నిధి అగర్వాల్ ఇందుకు మినహాయింపు అని చెప్పవచ్చు. హైదారాబాద్ లో పుట్టి బెంగళూరులో పెరిగింది నిధి అగర్వాల్. మోడల్ గా కెరీర్ ప్రారంభించిన ఈ ముద్దుగుమ్మ 2017లో మున్నా మైఖేల్ అనే హిందీ సినిమాతో వెండి తెరకు పరిచయమైంది. ఆ తర్వాత తెలుగు ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. 2018లో అక్కినేని నాగ చైతన్య నటించిన సవ్యసాచి సినిమాతో తెలుగు ఆడియెన్స్ ను పలకరించింది నిధి. ఈ సినిమా బాగా ఆడడంతో ఈ ముద్దుగుమ్మకు వరుసగా అవకాశాలు క్యూ కట్టాయి. అక్కినేని అఖిల్ తో నటించిన మిస్టర్ మజ్ను నిరాశపరిచినా ఇస్మార్ట్ శంకర్ ఈ బ్యూటీకి మంచి క్రేజ్ తీసుకొచ్చింది. ఇస్మార్ట్ శంకర్ సినిమాలో నిధి అందం, అభినయానికి అందరూ ఫిదా అయిపోయారు. సినిమా కూడా బ్లాక్ బస్టర్ కావడంతో ఈ ముద్దుగుమ్మ క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు వచ్చాయి. ఇస్మార్ట్ శంకర్ తర్వాత సుమారు 6 సినిమాల్లో నటించింది నిధి. అందులో పవన్, ప్రభాస్ సినిమాలు కూడా ఉన్నాయి. కానీ ఈ సినిమాలేవీ పెద్దగా ఆడలేదు. అయితే ఇప్పటికీ ఈ బ్యూటీ చేతిలో సుమారు అరడజను సినిమాలు ఉన్నాయి. ప్రస్తుతం నిధి అగర్వాల్ ఖాతాలో మూడు హిందీ సినిమాలు ఉన్నాయి. దీంతో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ ‘స్టోన్ బెంచ్ ప్రొడక్షన్స్’ బ్యానర్‌లో ఒక తమిళ చిత్రంలో నటిస్తోంది అందాల తార. అలాగే టాలీవుడ్‌లోనూ రెండు క్రేజీ ప్రాజెక్ట్‌లకు సైన్ చేసింది నిధి. మొత్తానికి వరుస ఫ్లాపులు వచ్చినా ఈ బ్యూటీ క్రేజ్ మాత్రం తగ్గడం లేదు.

థియేటర్లలో ఉండగానే ఓటీటీలోకి రజనీకాంత్ ‘జైలర్ 2’..

కోలీవుడ్ సూపర్‌స్టార్ రజనీకాంత్ నటించిన లేటెస్ట్ సినిమా ‘జైలర్ 2’. గతంలో వచ్చిన ‘జైలర్’ సినిమాకు ఇది సీక్వెల్. మొదటి భాగాన్ని తెరకెక్కించిన నెల్సన్ దిలీప్‌కుమార్ ఈ సీక్వెల్ ను కూడా తెరకెక్కించాడు. దసరా కానుకగా అక్టోబర్ 15న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. రజనీకాంత్ కెరీర్ లోనే కోలీవుడ్ సినిమా చరిత్రలో అత్యధిక కలెక్షన్లు సాధించిన సినిమాగా రికార్డుల కెక్కింది. ఇప్పటివరకు ‘జైలర్ 2’ సినిమాకు సుమారు రూ. 750 కోట్లకు పైగా కలెక్షన్లు వచ్చినట్లు ట్రేడ్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికీ చాలా చోట్ల ముఖ్యంగా తమిళనాడులో రజనీకాంత్ సినిమాకు హౌస్ ఫుల్ కలెక్షన్లు వస్తున్నాయి. అయితే ఇంతలోనే జైలర్ 2 సినిమా ఓటీటీలోకి వస్తోందంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో నవంబర్ 12 నుంచే జైలర్ 2 సినిమా ఓటీటీలోకి రానుందని తెలుస్తోంది. తమిళంతో పాటు తెలుగు, ఇతర భాషల్లోనూ ఒకేసారి రజనీకాంత్ మూవీ అందుబాటులోకి రానుందని వార్తలు వస్తున్నాయి. త్వరలోనే జైలర్ 2 ఓటీటీ రిలీజ్ డేట్ పై అధికారిక ప్రకటన వచ్చే అవకాశముందని తెలుస్తోంది. సన్ పిక్చర్స్ సంస్థ సుమారు రూ. 300 కోట్ల భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన జైలర్ 2 సినిమాలో చాలా మంది స్టార్స్ యాక్ట్ ఉన్నారు. రమ్యకృష్ణ, విద్యాబాలన్ మోహన్‌లాల్, శివ రాజ్‌కుమార్, జాకీ ష్రాఫ్, హృతిక్ రోషన్, విజయ్ సేతుపతి, మిథున్ చక్రవర్తి, సూరజ్ వెంజరమూడు, యోగిబాబు, మిర్నా మేనన్, రిత్విక్, మేఘనా రాజ్.. ఇలా ఎంతో మంది స్టార్స్ వివిధ పాత్రలు పోషించారు. అనిరుధ్ ఈ సినిమాకు సంగీతం సమకూర్చారు. ఇక జైలర్ 2 సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కుల కోసం అమెజాన్ ప్రైమ్ వీడియో భారీ మొత్తాన్ని వెచ్చించినట్లు తెలుస్తోంది. సుమారు రూ. 160 కోట్లతో ఈ ఓటీటీ డీల్ కుదిరినట్లు ఇండస్ట్రీ వర్గాలలో టాక్ వినిపిస్తోంది. ఇక జైలర్ 2 ఓటీటీ వెర్షన్ లో 30 నిమిషాల ఎక్స్‌ట్రా ఫుటేజ్ ఉండనుందని తెలుస్తోంది. శివరాజ్ కుమార్, మోహన్ లాల్, హృతిక్ రోషన్ లకు సంబంధించి కొన్ని అదనపు సన్నివేశాలను ఓటీటీ వెర్షన్ లో జోడించినట్లు తెలుస్తోంది.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at **Sri Muktheswara Publications**, Plot No. 31, Mallikarjuna Nagar Colony, Sagar Ring Road, Bairamal Guda, Hyderabad-500079, Dist. Rangareddy, Telangana. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**